RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 151 పేజీలు: 08 ఆదివారం16నవంబర్2025

## హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్!

ప్రజా గొంతుక డెస్క్ ప్రతిష్టాత్మకంగా ఉండే హైకోర్టు వెబ్సైటును ఎవరో హ్యాక్ చేసినట్లు ఐటి రిజిస్టర్ గుర్తించారు. వెంటనే ఎన్ఐసి సర్వర్ ప్రతినిధులకు ఈ విషయాన్ని చేరవేశారు. వారు సైతం దీనిపై విచారణ చేపడుతున్నారు. మరోవైపు జరిగిన ఉదాంతం పై తెలంగాణ రాష్ట్ర డిజిపి కి హైకోర్టు ఐటి రిజిస్టర్ ఫిర్యాదు చేశారు. డిజిపి సిఫార్సుతో హైదరాబాద్ ఛాబర్ క్రైమ్ పోలీసులు దీనిమీద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఐ బొమ్మనిర్వాహకుడుఅరెస్ట్

ప్రజా గొంతుక డెస్క్ ఐ బొమ్మ సైట్ నిర్వాహకుడు ఇమ్మడి రవి అరెస్ట్ అయ్యారు. శనివారం ఉదయం కూకట్‌పల్లిలో సీసీఎస్ పోలీసులు ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. నిన్న ఫ్రాన్స్ నుంచి హైదరాబాద్ వచ్చిన ఇమ్మడి రవిని..పక్కా సమాచారంతో అరెస్ట్ చేశారు హైదరాబాద్ పోలీసులు. ఇన్నేళ్లుగా కరేబియన్ దీవుల్లో ఉంటూ ఇమ్మడి రవి.. ఐ-బొమ్మ సైట్ నిర్వహిస్తున్నట్టు తెలుస్తోంది.




## 13 లక్షల కోట్ల పెట్టుబడులు

ప్రజా గొంతుక డెస్క్ సీఐఐ సదస్సు ద్వారా ఏపీకి భారీగానే పెట్టుబడులు వచ్చాయి. సిఐఐ సదస్సు ద్వారా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.గత 18నెలల్లో ఇన్వెస్ట్‌మెంట్స్ రూ.22 లక్షల కోట్లకు చేరాయన్నారు. శ్రీసిటీలో మరికొన్ని యూనిట్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. 12 ప్రాజెక్టుల ఏర్పాటుకు కంపెనీలతో లు కుదుర్చుకున్నారు. వీటి ద్వారా 12వేల 365 మందికి ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. 2028 నాటికి శ్రీసిటీని ఉత్తమ పారిశ్రామిక ప్రాజెక్టుగా మారుస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.






## మహిళ కుటుంబానికి 312 కోట్ల నష్టపరిహారం

ప్రజా గొంతుక డెస్క్ ఘోర విమాన ప్రమాదంలో చనిపోయిన ఓ భారతీయ మహిళ కుటుంబానికి రూ.317 కోట్ల పరిహారం లభించింది. ఈ మేరు చికాగోలోని ఫెడరల్ కోర్టు విమానయాన సంస్థను పరిహారం చెల్లించాల్సిందిగా ఆదేశించింది.

## మహిళా ఉద్యోగులకు రుతుస్రావ సెలవులు

ప్రజా గొంతుక డెస్క్ పని చేసే మహిళల కోసం కర్ణాటక ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది. భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా, రాష్ట్రంలోని మహిళా ఉద్యోగులందరికీ సంవత్సరానికి 12 వేతనంతో కూడిన పీరియడ్ సెలవులను మంజూరు చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది.రుతుస్రావ సెలవులను మహిళా కార్మికోద్యోగుల హక్కుగా గుర్తించడంలో కర్ణాటక రాష్ట్రం దేశంలో మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది.





## ఆడబిడ్డల వైపు చూడాలంటేనే భయపడాలి..

### పేదరికం మూలంగానే రాష్ట్రంలో నక్సలైట్లు

ప్రజా గొంతుక డెస్క్ మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పేదరిక మూలంగానే ఈ రాష్ట్రంలో నక్సలైట్లు వచ్చారని అన్నారు. మరి ముఖ్యంగా శ్రీకాకుళం వంటి మారుమూల ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారుల దోపిడీ భరించలేక ఎన్నో విప్లవ ఉద్యమాలు పుట్టుకొచ్చాయన్నారు. అందుకే కొప్పుల రాజు వంటి ఐఏఎస్‌లు మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు అందజేశారని వివరించారు. కోటి మంది మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చాలని, వారందరినీ కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.ఆడబిడ్డల వైపు చూడాలంటేనే భయపడాలి. మహిళల ఐకమత్యం ముందు ఎవ్వరూ నిలవలేరు" అని సీతక్క చెప్పారు. గ్రామాల్లో, పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళా సంఘాలు మరింత క్రియాశీలకంగా ఉండాలని ఆమె సూచించారు.

## బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు

ప్రజా గొంతుక డెస్క్ బహిరంగ సభలో ప్రసంగించిన ప్రధాని మోదీ, బీహార్ కుల ఆధారిత రాజకీయాలను తిరస్కరించిందని అన్నారు.బీహార్ ప్రజలు కుల రాజకీయాలను తిరస్కరించారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. సమాజంలోని ప్రతి వర్గం ఎన్డీఏకు మద్దతు ఇచ్చింది. కాంగ్రెస్, ఇతర పార్టీలు బీహార్ ప్రజలకు సాకులు చెప్పడానికి ప్రయత్నించాయి. కానీ వారు వినలేదు. దేశం ఈ ముస్లిం లీగ్-మావోయిస్ట్ కాంగ్రెస్‌ను తిరస్కరించిందని ప్రధాని అన్నారు. జాతీయవాద ఆలోచనలతో పెరిగిన కాంగ్రెస్ పార్టీలో పెద్ద భాగం ఉంది. పెద్దల చర్యలతో దేశం విచారంగా ఉంది. ఇప్పుడు కాంగ్రెస్‌ను ఎవరూ రక్షించలేని పరిస్థితి ఏర్పడిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం16నవంబర్2025






# ఆదివాసీ సమాజానికి మార్గదర్శి బిర్సా ముండా

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి నవంబర్ 15) భగవాన్ బిర్సా ముండా 150వ జయంతిని స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్ లు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలు వేసి, జ్యోతి వెలిగించి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ భారత దేశాలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గిరిజన హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు బిర్సా ముండా త్యాగాలను, ఆదర్శాలను గుర్తుచేశారు. ఆయన జీవితమే ఆదివాసీ హక్కుల సాధనకు, స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తి దాయకం అన్నారు. బిర్సా ముండా పోరాటం భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల్లో ఒక వినూత్న ఘట్టంగా చరిత్రలో నిలిచిపోతరన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఓ ఎల్లయ్య ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నీలిమ, విద్యార్థులు, సిబ్బంది దళితులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో పరేడ్ నిర్వహణ అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ సమీక్ష





ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి నవంబర్ 15) శనివారం రోజు, మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ సిబ్బందికి పరేడ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ హాజరై సమీక్ష నిర్వహించారు. అదనపు ఎస్పీ సిబ్బంది క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, యూనిఫాం డ్రస్ కోడ్, మరియు విధుల పట్ల చూపుతున్న చురుకుదనాన్ని సమీక్షించారు. అదనపు ఎస్పీ ఈ సందర్భంగా మాట్లాడుతూ:పరేడ్ సిబ్బంది ఫిట్‌నెస్, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ పెంపొందించడంలో ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ సిబ్బంది పౌరులతో మర్యాద మరియు వినయంతో వ్యవహరించీ ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలి అని సూచించారు. నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ పరేడ్ లో మెదక్ డియస్పి . ప్రసన్న కుమార్, మరియు ఏఆర్ .డియస్పి రంగా నాయక్ , రాజా శేఖర్ రెడ్డి , సీసీస్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి ఆర్ఐ శైలందర్, మరియు ఎస్సై లు సిబ్బంది పాల్గొన్నారు.



# తాళ్ళమడ లో శ్రీ లక్ష్మి నారాయణస్వామి రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సండ్ర

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు సత్తుపల్లి మండలం, తాళ్ళమడ గ్రామంలో నూతనంగా నిర్మించబడిన శ్రీ లక్ష్మి నారాయణస్వామి రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు. ఈ సందర్భంగా పార్టనర్స్ వడ్లపూడి రాంబాబు, కొనకళ్ళ పాండురంగా రావు, కొనకళ్ళ శంకర్ రావు, పాకలపాటి శ్రీనివాసరావు, జల్లిపల్లి విశ్వేశ్వరరావు, కోరుకొండ రామమధు బాబు లకు శుభాకాంక్షలు తెలియజేసారు. వారి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర గారిని పార్టనర్స్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దొడ్డ శంకర్రావు, శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, కూసంపూడి మహేష్, కొత్తూరు ఉమామహేశ్వర రావు, మల్లూరి అంకంరాజు, చంద్ పాషా, నరుకుల్లా శ్రీను, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు తదితరులున్నారు.



# కంఠ మహేశ్వర స్వామి గుడి నిర్మాణ భూమి పూజా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం ముఖ్యఅతిథిగా హాజరైనశాసనసభ్యులు దొంతి మాధవరెడ్డినెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠ మహేశ్వర స్వామి దేవాలయానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కంఠమహేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ ,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్ , రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివకుమార్, ఉపాధ్యక్షులు పోలిశెట్టి బాను, చల్ల పాపిరెడ్డి ,మైనారిటీ కాంగ్రెస్ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్, అఫ్జల్ ,గౌడ సంఘ నాయకులు కులస్తులు తదితరులు పాల్గొన్నారు

# బీసీ రిజర్వేషన్ల బిల్లుని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పించాలి!



ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల పట్టణం శనివారం తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లులని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని. బీసీ సమాజ్ ఆధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులు హైస్కూల్ గ్రౌండ్ ఆవరణలో చాయ్ పే చర్చ కార్యక్రమంలో. ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని 9వ షెడ్యూల్లో చేర్పిస్తేనే బీసి రిజర్వేషన్ల బిల్లు గట్టెక్కుతుందని వారు తెలిపారు. బీసీ బిడ్డలకు రిజర్వేషన్ల హక్కు దక్కాలంటే రాజ్యాంగ సవరణ ఒకటే పరిష్కారమని వారు తెలిపారు. నరేంద్ర మోడీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై చొరవ తీసుకోవాలని బీసీల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు కోరారు. బీసీ కోటాలో ముస్లింలు ఉన్నారనే సాకుతో బీసీ రిజర్వేషన్లకు అడ్డుకోవడం తగదని వారు పేర్కొన్నారు. గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్, పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్లో సైతం ముస్లింలతో కూడుకుని ఉన్న బీసీ కోటాకి బిజెపి అభ్యంతరం చెప్పడం లేదని.. తెలంగాణలో సాకులు చెప్పడం తగదని వారు పేర్కొన్నారు. రిజర్వేషన్ల ద్వారానే వెనుకబడిన వర్గాల సమాన అభివృద్ధి సాధ్యమని, రాజ్యాంగ లక్ష్యాలు నెరవేరుతాయని తెలిపారు. బీసీ బిడ్డల సహనాన్ని పరీక్షించవద్దని, అన్ని పార్టీలు తమ నిజాయితీ నిరూపించుకుని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తెలిపారు. గతంలో తమిళనాడు లోని జయలలిత పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు వేరువేరైనా.. పార్టీలకతీతంగా బీసీల మేలు కోసం పనిచేశాయని.. నేడు అదే విశాల దృక్పథాన్ని ఆయా పార్టీల నాయకులు ప్రదర్శించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరేడ్ల శ్రీనివాస్, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, తెలంగాణ జన సమితి నాయకులు నీరటి రాజన్న, సామాజిక ఉద్యమకారులు కామిల్ల జయరావు, ప్రముఖ న్యాయవాది కర్రె లచ్చన్న,గాదె సత్యం, బియ్యాల సత్తయ్య, రాజేశం గౌడ్, కర్ణె శ్రీధర్, సదానందం, సల్ల విజయ్ కుమార్, షబ్బీర్ పాషా, మొగిలి తిరుపతి, కైరం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 15:మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని భీమ్లా తండా గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండా లో కేతావత్ శంకర్ అనారోగ్యంతో మృతి చెందారు,మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు ద్వారా విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి, ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు,శ్రీనివాస్ గౌడ్,సురేందర్ రెడ్డి, మంజ తార్య, మాంజ్య, తార్య బాలునాయక్, జెల్ సింగ్, నర్సింగ్, గేమ్సింగ్ తదితరులు పాల్గొన్నారు.





# పశు వైద్యశాల ద్వారా సమర్ధవంతమైన సేవలుఅందించాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (పాపన్నపేట నవంబర్ 15 )పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామంలోని పశువైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. వైద్య సేవలు, మందుల రికార్డులను పరిశీలించారు. పశు వైద్యశాలకు క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని ఆదేశించారు. హాస్పిటల్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,ఎప్పుడు పాడి రైతులకు అందుబాటులో ఉండి పాడి పశువుల సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించి వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పశు వైద్య అధికారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వరుస చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్టు జైలుకు తరలింపు

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని తోపనపల్లి మరియు బొల్లికొండ గ్రామాలలో వరుస చోరీలకు పాల్పడుతూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తూ తప్పించుకుని తిరుగుతున్న వ్యక్తిని ఎట్టకేలకు ఎస్సై మహేందర్ అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు వివరాలలోకి వెళితే బానోతు అజయ్ కుమార్ వృత్తి డ్రైవర్, బొల్లికొండ గ్రామ నివాసి ఇతని నుండి 28 తులాల వెండి మరియు ఒక తులం బంగారం అతని వద్ద రికవరీ చేశారు ఇతడు గతంలో కూడా పలు నేరాలు చేశాడని తెలిపారు వరుస చోరీలకు పాల్పడుతున్న అజయ్ కుమార్ పై పలు కేసులు నమోదు చేసి మహబూబాబాద్ జైలుకు తరలించినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు



# జయముఖి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్‌లో జనజాతీయ గౌరవ్ దివస్.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 15 నవంబర్ 2025. చెన్నారావుపేట మండలం లో గల జయముఖి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్‌లో, జనజాతీయ గౌరవ్ దివస్ సందర్భంగా సాంస్కృతిక మరియు సాహిత్య కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినవి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంలో నిర్వహించిన ఆర్ట్ మరియు ఎలోక్యూషన్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులకు ప్రత్యేక ప్రశంస పత్రాలు అందజేయబడినవి. ప్రిన్సిపాల్ డా. వి. జనకి గారు విజేతలను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు జాతి సాంస్కృతిక వారసత్వంపై అవగాహన పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఎన్ ఎస్ ఎస్ కో – ఆర్డినేటర్ బి. సందీప్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలను ప్రశంసించారు. ఇటువంటి కార్యకలాపాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని తెలిపారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# హెూమ్ గార్డుల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాన్ని అదనపు ఎస్పీ సమీక్ష





ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి నవంబర్ 15)శనివారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు హెూం గార్డ్స్ కు ప్రమాద భీమా, ఆరోగ్య భీమా పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ . ఎస్ మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యాక్సిస్ బ్యాంక్ అధికారులు మాట్లాడుతూ, అకౌంట్ హెూల్డర్ ప్రమాదంలో మరణిస్తే వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు రూ.40 లక్షలు పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ హెూమ్ గార్డులు జిల్లా పోలీస్ వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తూ ప్రజల రక్షణలో ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఈ సిబ్బందికి అవసరమైన సహాయం, మార్గదర్శకత మరియు సంక్షేమ కార్యక్రమాలను అందించడం పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని తెలిపారు. ఆర్థిక నిర్వహణ, పొదుపు అలవాట్లు, భవిష్యత్ ప్రణాళికపై సరైన అవగాహన పెంపొందితే కుటుంబాలు మరింత స్థిరతను, భద్రతను పొందగలవని వివరించారు.అకస్మాత్తుగా మరణం సంభవించిన సందర్భంలో కుటుంబాలకు కనీస ఆర్థిక భరోసా అందించడానికి టర్మ్ ఇన్సూరెన్స్ లేదా లైఫ్ కవర్ తప్పనిసరి అని ఆయన సూచించారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలే భవిష్యత్తులో పెద్ద ఆర్థిక భారం కావచ్చని, అందువల్ల సరైన హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ కుటుంబాన్ని ఆర్థిక నష్టాల నుండి రక్షిస్తుందని తెలిపారు. పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని సేవింగ్స్ ప్లాన్‌లు, విద్యా పాలసీలు వంటి పథకాలలో పెట్టుబడి పెట్టడం ఎంతో మంచిదన్నారు.యాక్సిస్ బ్యాంక్ అందిస్తున్న తక్కువ ప్రీమియంతో కూడిన ప్రత్యేక ఇన్సూరెన్స్ ప్యాకేజీలు, కుటుంబ కవర్, క్యాష్‌లెస్ చికిత్స వంటి ప్రయోజనాలను ప్రతి హెూమ్ గార్డ్ సిబ్బంది తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం మరియు ప్రైవేట్ బ్యాంకులు అందిస్తున్న రుణ పథకాలు, పొదుపు పథకాలు, బీమా సేవలు, పెన్షన్ ప్రయోజనాలు వంటి సౌకర్యాలు కూడా సిబ్బంది కుటుంబ భద్రతకు చాలా ఉపయోగకరమని పేర్కొన్నారు.హెూమ్ గార్డుల సంక్షేమాన్ని మెరుగుపర్చేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య శిబిరాలు, ఆర్థిక సలహా శిబిరాలను నిర్వహించే దిశగా పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని అదనపు ఎస్పీ తెలిపారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలంటే సిబ్బంది సంక్షేమం కూడా సమాన ప్రాధాన్యత కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ రంగా నాయక్ ఆర్ఐ శైలేందర్, ఆర్ఎస్ఐ నరేష్ యాక్సిస్ బ్యాంక్ అధికారులు, హెూమ్ గార్డ్ రైటర్, శ్రావణ్ మరియు జిల్లా హెూమ్ గార్డులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించిన సింగరేణి డైరెక్టర్



నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి %-% డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు, జి.ఎం. ఎం. షాలేం రాజు ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 15/ కొత్తగూడెం :నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో, సింగరేణి కొత్తగూడెం ఏరియా సహకారంతో నవంబర్ 16, 2025 (ఆదివారం) రోజున జరగనున్న “మెగా జాబ్ మేళా” ఏర్పాట్లను సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్స్) కె. వెంకటేశ్వర్లు మరియు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు శనివారం పరిశీలించారు.ఆర్టీసీ బస్టాండ్ ప్రక్కన గల కొత్తగూడెం క్లబ్‌లో ఆదివారం ఉదయం 9:00 గంటలకు ప్రారంభమయ్యే ఈ జాబ్ మేళా ఏర్పాట్లను డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు స్వయంగా పర్యవేక్షించి, నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కే సాభీర్ పాషా కూడా ఆయనతో పాటు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు మరియు సి.పి.ఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే సాభీర్ పాషా మాట్లాడుతూ, నిరుద్యోగ యువత ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని తప్పకుండా సద్వినియోగపరచుకోవాలని పిలుపునిచ్చారు. అధిక సంఖ్యలో కార్యక్రమానికి హాజరై, తమ జీవనభృతికి అవసరమైన ఉద్యోగాలను పొందుకోవాలని ఆకాంక్షించారు.ఈ జాబ్ మేళాలో 18 నుండి 40 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చు. అభ్యర్థులకు కనీస అర్హతలుగా పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, పీజీ, ఫార్మసీ వంటి విద్యా అర్హతలు ఉండాలి.అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరయ్యేటప్పుడు తప్పనిసరిగా తమ ఒరిజినల్ సర్టిఫికేట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు మరియు వాటి జిరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు.ఈ ఏర్పాట్ల పరిశీలన కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం. షాలేం రాజుతో పాటు ఎస్.ఓ.టు జి.ఎం. జి.వి. కోటిరెడ్డి, ఏ.జి.ఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డి.జి.ఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డి.జి.ఎం (ఐ.ఈ) ఎన్. యోహాన్ మరియు ఇతర సంబంధిత కొత్తగూడెం, కార్పొరేట్ అధికారులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్లు -ప్రగతికి మెట్లు గ్రీన్ మధిర లక్ష్యంగా పనిచేద్దాం



– తహసీల్దార్ రాంబాబు... ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుషేర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో మధిర ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆర్.లత అధ్యక్షతన జరిగిన సుస్థిర అభివృద్ధి కొరకు మొక్కల పెంపకం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిధి గా మధిర తహసీల్దార్ ఆర్ రాంబాబు పాల్గొని మాట్లాడుతూ ఢిల్లీ లాంటి నగరాలలో కాలుష్యం వలన ప్రజలు ఆక్సిజన్ తో ఇబ్బంది పడి ఆక్సిజన్ హబ్ వెళ్ళాలిసివస్తున్నది అందుకే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి గ్రీన్ మధిర చేద్దామని తెలిపారు మరొక అతిధి శ్రీ రమేష్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ మధిర టౌన్ మాట్లాడుతూ గ్లోబల్ వామింగ్ లో ఉన్న ఇబ్బందులు తొలిగించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని, ప్లాస్టిక్ ను నిరోదించాలని కోరారు. మరొక అతిధి శ్రీ మాధవరపు నాగేశ్వరావు రిటైర్డ్ ఎంపీడీఓ మాట్లాడుతూ చెట్లను నాటడం వలన పర్యావరమే కాకుండా వివిధ రకాల ఉపయోగాలు ఉన్నాయని పండ్లు, నీటిని అరికట్టడం, వైద్యానికి ఉపయోగం ఉన్నదని తెలిపారు. షేర్ సంస్థ డైరెక్టర్ గోపాలరెడ్డి మాట్లాడుతూ గ్రీన్ మధిరను చేయుటకు నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంటర్నెట్ ఎక్స్చేంజి, న్యూఢిల్లీ వారి సౌజన్యంతో మొక్కలు నాటడం వాటిని సంరక్షణ మరియు అవగాహనా హైస్కూల్ స్థాయిలో వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతి ప్రదానం చేయుట కొరకు మధిర పట్టణ సామాజిక సేవకులు పత్రిక ప్రతినిధులు అధికారులు,పట్టణ ప్రజలు పాల్గొని అభివృద్ధి చెందుతున్న మన మధిరను గ్రీన్ మధిరగా మార్చుదామని కోరారు. విజయకుమార్( ఫారెస్ట్ డిపార్ట్మెంట్ )మాట్లాడుతూ వర్షం సకాలంలో పడాలంటేమొక్కలు ఆధారం అని వర్షపు నీటిని భూమి కోత కాకుండా మొక్కలు కాపాడతాయని తెలిపారు తదనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేసి మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ బి తౌరియా ఆర్ సి ఎహె సాంబయ్య అధ్యాపకులు టీ నాగరాజు ఎం లాలయ్య పి కమల ఎస్ కె జరీనా బేగం టీ ప్రగతి కె కొండలరావు కళాశాల విద్యార్థులు షేర్ సిబ్బంది హనుమంతరావు రామిరెడ్డి గోపాలస్వామి శ్రీకాంత్ పాల్గొని మొక్కలు నాటారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఏమ్మెల్యే కేపీ వివేకానంద్





కుత్బుల్లాపూర్ నవంబర్ 15 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారంలోని సత్యగౌరి కన్వెన్షన్ లో శనివారం కుత్బుల్లాపూర్ ఏమ్మెల్యే కేపీ వివేకానంద్ వ్యక్తిగత సహాయకుడు మల్లేష్ కుమార్తె వివాహ వేడుకల్లో ఏమ్మెల్యే కేపీ వివేకానంద్ తో కలిసి వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం కొంపల్లిలోని చంద్ర రెడ్డి గార్డెన్స్ లో సుచిత్ర బీఆర్ఎస్ నాయకులు సమ్మయ్య నేత కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ.



# జువ్వజీ ఆనందరావు ఆధ్వర్యంలో

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మాజీ కేంద్ర మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి కృషితో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయడం జరిగింది. ఈ చెక్కులు1) నక్కులూరి స్వప్న-195002) వి వెంకటేశ్వర్లు-17500ఈరోజు మధిర శ్రీమతి రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో జవ్వాజి ఆనందరావు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకి వైద్య ఖర్చులకోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కృషితో పేద ప్రజలకు నిధులు మంజూరు చేయడం చాలా సంతోషకరమైన విషయమని తెలిపినారు. ఈ చెక్కులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు రేవంత్ రెడ్డి కి మరియు మాజీ కేంద్ర మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి రేణుక చౌదరి కి మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు పెద్దలు తుమ్మల నాగేశ్వరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి కర్లపూడి అప్పారావు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి మండల నాయకులు ఆవల గురుబ్రహ్మం జల్లేపల్లి ప్రసాద్ బాధ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొని చెక్కులు పంపిణీ చేసినారు.

# ఆదివాసీలకు స్ఫూర్తి శిఖరం బిర్సా ముండా జయంతి వేడుకలు



వెంకటాపురం, నవంబర్ 15 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివాసీ హక్కుల తొలి పోరాట యోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను కమ్మరిగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ లు పాల్గొని బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాడు బ్రిటిష్ అరాచకాలను ఎదిరించి ఆదివాసీల హక్కుల కోసం అఖండ పోరాటం సాగించిన యోధుడు బిర్సా ముండా అని గుర్తుచేశారు. చిన్న వయస్సు లోనే కన్నుమూసినా, తన పోరాట పటిమతో ఆంగ్లేయులకు చెమటలు పట్టించిన మహావీరుడిగా చరిత్రలో నిలిచిపోయాడన్నారు. బ్రిటిష్ దాష్టికాలను ఎండగట్టి ఆదివాసీలను ఒకతాటిపైకి తెచ్చి చైతన్య వంతులను చేసిన మహానేతగా బిర్సా ముండా పేరొందాడని చెప్పారు. ఆదివాసీ ప్రతిఘటన బలాన్ని గుర్తించిన బ్రిటిష్ పాలకులు ఆయన్ను అరెస్టు చేసి విషప్రయోగం చేసి హతమార్చిన విషాదకర సంఘటనను స్మరించారు. ఆయన వీరత్వం, ధైర్యం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపించిన దారిలోనే ఆదివాసీ హక్కుల కోసం కంకణం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొండ్వాన గ్రామ పెద్దలు పూనెం నాగేశ్వరరావు, పర్శిక మోహనరావు, కార్యకర్తలు పర్శిక బాబురావు, వెంకటేశ్, దిలీప్, రాజేష్, పార్థు, జస్వంత్, సబక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఫోటోగ్రఫీ రంగానికి ఎస్కే షరీఫ్ మరణం తీరని లోటు

వెంకటాపురం, నవంబర్ 15,ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి సతీష్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల స్పందన ఫోటో %డ% వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన సమావేశంలో భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ ఫోటోగ్రాఫర్, అనేక అవార్డులు అందుకున్న ఎస్.కే. షరీఫ్ ఆకస్మిక మరణంపై గాఢ సంతాపం వ్యక్తం చేశారు. దశాబ్దాల పాటు ఫోటోగ్రఫీ రంగంలో కళాత్మక క్షణాలను సృష్టిస్తూ, ప్రతి ఫ్రేమ్కు ప్రాణం పోసే నైపుణ్యంతో పేరుపొందిన ఆయన మరణం ఫోటోగ్రఫీ ప్రపంచానికి పెద్ద లోటు అని పేర్కొన్నారు. పెళ్లిళ్లు, శుభకార్యాలు, పండుగలు, సామాజిక కార్యక్రమాలలో ఏ సందర్భమైనా షరీఫ్ క్లిక్ చేసిన ప్రతి ఫోటో ఒక కథ చెబుతుందని అభిమానులు స్మరించారు. కొత్తగా ఫోటోగ్రఫీ నేర్చుకునే యువతకు గొప్ప గురువుగా నిలిచి, కెమెరా టెక్నిక్స్ నుంచి ఫ్రేమ్ సెట్టింగ్స్ వరకు తన అనుభవాన్ని ఎవరితోనైనా స్వేచ్ఛగా పంచుకునే మహానుభావుడని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు ఉచిత సేవలు అందించడం, అవసరమైన వారికి కెమెరాలు ఇవ్వడం, ప్రోత్సాహక మాటలతో వారిని నిలబెట్టడం ఆయన మానవత్వానికి నిదర్శనమని గుర్తుచేశారు. షరీఫ్ కుటుంబానికి యూనియన్ అండదండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీరాముల సధశివరావు, రాగం సాంబ, చెన్నం రాజు, వంకాయల రాము, వేల్పుల కిశోర్, చిట్యాల రవీందర్, బంధ రవి తదితరులు పాల్గొని ఆయన సేవలను స్మరించారు. “ఆయన కెమెరా క్లిక్స్ ఇక వినిపించకపోయినా, ఆయన బంధించిన వేలాది భావోద్వేగ క్షణాలు ఎప్పటికీ ఆయనను గుర్తు చేస్తూనే ఉంటాయి” అని నిర్వాహకులు భావోద్వేగంతో తెలిపారు.

# విజేతలుగా నిలిచిన షైన్ హై స్కూల్ విద్యార్థులు







ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు నెహ్రూ జయంతి మరియు వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యువజన కాంగ్రెస్ తెలంగాణ మరియు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన షైన్ హై స్కూల్ లో వ్యాసరచన పోటీ నిర్వహించారు.విజేతలుగా నిలిచిన వారికి ఈరోజు ఖమ్మం లో రామ భక్త కాళాక్షేత్రంలో బహుమతులు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీ రామ సహాయం రఘురామ రెడ్డి తుమ్మల యుగంధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భానోత్ విజయబాయ్ గారు,యడవల్లి సంతోష్ గారు విచ్చేసారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సార్ పాషా డైరెక్టర్ లాల్ మహమ్మద్ ప్రిన్సిపాల్ శ్వేత అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు గణిత భోదకులు నాగుల్ మీరా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఖ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 16 నవంబర్ 2025

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో సాధన శూరులకు సన్మానం



గజ్వేల్ నవంబర్ 15 ( ప్రజా గొంతుక )గజ్వేల్ లో శనివారం సాధనా శూరుల అద్భుత ఇంద్రజాల కళా ప్రదర్శన పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇలాంటి కళ అమోగమని గుర్తించి సన్మానించింది సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ. గాడిపల్లి భాస్కర్ వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఈ ఇంద్రజాల ప్రదర్శన. 8 మంది సాధన శూరుల కళాకారులను ఘనంగా సన్మానించి సీతారాముల చిత్ర పతాలను అందజేశారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... శూరత్వం అంటే కేవలం కండబలమే కాదు పాండిత్యం కలవారిని సూరి అని గౌరవిస్తారన్నారు. చదువు సంధ్యలు తక్కువైనా అపారమైన సాధన వలన సూరులైన వారు కొందరున్నారు. వారే సాధనా శూరులుగా పిలుస్తున్నామన్నారు. సాధన శూరులు వీరి ప్రదర్శనలు మంత్ర, తంత్ర, మాయ, ఇంద్రజాల వంటి అద్భుతమైన విజ్ఞానం, మాయా కళలతో, ప్రజలను విస్మయానికి గురి చేస్తాయన్నారు. వీరి ప్రదర్శన నిరంతర సాధనా శ్రద్ధ ఎంతో అవసరం అన్నారు. గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ...సాధన శూరుల కళా ప్రదర్శన అద్భుతం అని కొనియాడారు. ప్రతి కళా కారుణ్ణి ప్రోత్సాహించి సన్మానిస్తున్న రామకోటి సంస్థ లక్ష్యం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బొల్లిబోతుల దేవదాసు, ఉపాధ్యక్షులు కోట కిషోర్, ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లం రాజు, కోశాధికారి దేవసాని హనుమాన్ దాస్, సహాయ కార్యదర్శి పాశికంటి శ్రీనివాస్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గాడిపల్లి అనూప్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ యువజన అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి గాడిపల్లి బలరాం, తలకొక్కుల మధుసూదన్, హనుమాన్ల నాగరాజు, దేవసాని వాసుదేవు, సబ్బని చంద్రమౌళి, గుండు మల్లేశం, సాయి మహేష్, బత్తిని నరేష్, దావత్ సతీష్, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# నవశకం ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణి





ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుఎర్రుపాలెం మండల కేంద్రంలో గల కరుణ నివాస్ వృద్ధాశ్రమంలో నవశకం ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. చలికాలం కావడం వలన వృద్ధులు చలితో బాధపడుతున్నరనే విషయం తెలుసుకున్న నవశకం ఫౌండేషన్. వారి ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ నవశకం ఎర్రుపాలెం మండల ఇన్చార్జి మారబత్తుల మోహన్రావు నవశకం ప్రధాన కార్యదర్శి సగుర్తి వెంకటేష్ ఉపాధ్యక్షులు కొర్లపాటి వెంకటేశ్వరరావు కార్యనిర్వహణ అధ్యక్షులు దేవరకొండ సుధాకర్ కోశాధికారి అక్కుల రావు ట్రెజరర్ కూరపాటి రాజేష్ నవశకం సలహాదారుడు బలుగూరి వెంకయ్య మరియు ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దిల్ కుష్ నగర్ బస్తీకీ ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించండి

బాలానగర్ నవంబర్ 15 ( ప్రజా గొంతుక ) కూకట్పల్లి నియోజకవర్గం లోని దిల్ కుష్ నగర్ బస్తీకి గతంలో 18 సంవత్సరాల నడిచిన ఆర్టీసీ బస్సు నడిచింది ఈ మధ్యకాలంలో నూతన సీసీ రోడ్ల పనుల సందర్భంగా బస్సు ఆగిపోయింది అని ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ... తిరిగి బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో దపాలుగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న డిపో మేనేజర్ కి వినతి పత్రాలు ఇచ్చిన బస్సు సౌకర్యం కల్పించడంలో డిపో మేనేజర్లు సానుకూలంగా డిప్యూటీ లేకపోవడం ప్రజల సమస్యలను పట్టించుకోనట్టే భావిస్తున్నామని అన్నారు. కూకట్పల్లి డిప్యూటీ రీజినల్ మేనేజర్ అపర్ణ కళ్యాణి వినతిపత్రం ఇచ్చి దిల్కుష్ నగర్ కి బస్సు సౌకర్యం కల్పించాలని వినతిపత్రం ఇచ్చారు. దిల్ కుష్ నగర్ బస్తికి బస్సు సౌకర్యం వచ్చేవరకు సిపిఎం పార్టీ ప్రజల పక్షాన పోరాటాల నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ సభ్యురాలు ఏ.విజయ, నవ్య, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కామ్రేడ్ మంద బాబురావు 23వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ ప్రతినిధి//అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండల సిపిఎం మాజీ జడ్పిటిసి మంద బాబురావు 23వ వర్ధంతిని బోనకల్ మండల కేంద్రంలోని ఆయన స్థూపం వద్ద శనివారం బాబురావు కుటుంబ సభ్యులు మరియు బోనకల్ సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 2001 లో జరిగిన జడ్పిటిసి ఎన్నికలలో మంద బాబురావు సిపిఎం పార్టీ నుంచి ఘన విజయం సాధించారు. అనేక ప్రజా పోరాటాలలో మంద బాబురావు పాల్గొన్నారు.15/11/2003 లో గుండెపోటుతో మంద బాబురావు మరణించగా ఆయన స్వస్మరణ సభను ఆనాడు బోనకల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈరోజు జరిగిన 23వ వర్ధంతి సందర్భంగా పార్టీ జెండాను పార్టీ సీనియర్ నాయకులు చెన్నా లక్ష్మాద్రి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో పార్టీ మండల కార్యదర్శి కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్, పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మాజీ కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, కెవిపిఎస్ మండల నాయకులు ఏసుపోగు బాబు, బోనకల్ గ్రామ శాఖ సభ్యులు భూక్య జాలు, నారపోగు జాన్ సైమన్, గద్దె రామారావు, గంగుల శివ, గడ్డికొప్పుల పుల్లయ్య, బొబ్బిళ్ళపాటి రాజు, రిటైర్డ్ ఉద్యోగి ఎస్ కె సిలార్, చొప్పకట్లపాలెం శాఖ కార్యదర్శి చలమల అజయ్ కుమార్, సీనియర్ నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు చిరునోముల పార్టీ సీనియర్ నాయకులు చేపూరి వెంకటేశ్వర్లు దివ్యదయ వృద్ధాశ్రమం నిర్వాహకులు కోపూరి ఇజ్రాయిల్ పల్లెకంటి గోపి పల్లెకంటి నాగరాజు మంద బాబురావు సతీమణి సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు మంద కళావతి మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోషన్శ్యామ్పుట్టినరోజుసందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్లోఅన్నదానం



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎమ్మార్పీఎస్ మధిర మండలం ఇంచార్జ్ పార్శపు ఎనుక మాదిగ మనవడు రోషన్ శ్యామ్ పుట్టినరోజు సందర్భంగా మధిర ఆదరణ సేవ ఫౌండేషన్ అనాధాశ్రమం నందు వృద్ధులు మతిస్థిమితం లేని వాళ్ళకి అన్నదాన కార్యక్రమం మరియు ఫ్రూట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు రాయవరపు దాసు మాదిగ యేసుపోగు ఇర్మియ మాదిగ కూరపాటి సురేష్ మాదిగ కుటుంబ సభ్యులు పార్శపు రాకేష్ సింధు తదితరులు పాల్గొన్నారు.





# కొనుగోళ్లల్లో ఇంకా వేగం పెరగాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (పాపన్నపేట నవంబర్15) ధాన్యం డబ్బులు చెల్లింపులలో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు,పాపన్నపేట మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ తో కలిసి పరిశీలించారు.ముందుగా కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం ఎంత, అందులో ఎంత మేరకు కొనుగోలు చేసారు... ఇంకా తేమ శాతం రావాల్సిన ధాన్యం ఎంత ఉంది, కొనుగోలు పూర్తి అయిన ధాన్యం వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసారా లేదా, అలాగే కొనుగోలు అయిన ధాన్యంట్యాగ్ చేసిన మిల్లులకి తరలిస్తున్నారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్రాహుల్ రాజ్ మాట్లాడుతూ.... ఈ ఖరీఫ్ సీజన్ కి సంబందించి...ధాన్యం డబ్బుల చెల్లింపులలో మరింత వేగం పెంచి ముందుకు పోవాలని తెలిపారుగత సంవత్సరం ఇదే నెలలో 10,185 మంది రైతుల నుంచి 61,231.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 4.71 కోట్ల రూపాయలను చెల్లించగా,ప్రస్తుత సీజన్ కి... ఇప్పటివరకు 27,252 మంది రైతుల నుండి 1,14,077.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 102.84 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు,తేమ శాతం వచ్చి కొనుగోలు కి సిద్ధంగా ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం గా జరగాలన్నారుఅదే విధంగా కొనుగోలు కి సంబందించినరిజిస్టర్ లన్ని పక్కాగా నిర్వహించాలన్నారు,ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా..స్పెషల్ ఇన్స్పెక్షన్ టీం ను నియమించి పర్యవేక్షణ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారుఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్ లోని నాగులకుంటను సుందరీ కరణ చేయాలి

ఎండి పాషా, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చౌటుప్పల్ మున్సిపాలిటీలోని నాగులకుంట ను సిపిఎం పార్టీ చౌటుప్పల్ కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,గోశిక కరుణాకర్ మాట్లాడుతూ చౌటుప్పల మున్సిపాలిటీలో నడి బొడ్డున నాగులకుంటగా 100 సంవత్సరాల క్రితం ఏర్పడినటువంటి కుంటలోకి వర్షం నీరుతో మాత్రమే ఉండే కుంట లోకి చుట్టూ మురికి నీరు కూడా కుంటలోకి రావడం వల్ల కుంట నుండి అలుగు వెళ్లకుండా ఆ నీరు మొత్తం మురికితో మారిపోయి దుర్గంధం, దోమలు, పందులు, విపరీతముగా సంచరించడం వల్ల చుట్టుపక్కల ఉన్న ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలక మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో నాగులకుంటను సుందరీ కరణ చేస్తామని చెప్పి కొంత మేరకు చేసి వదిలేయడం వల్ల నాగులకుంట మొత్తం చెత్తతో నిండి దుర్గంధాన్ని వెదజల్లుతుందని ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి ఆ మురుగునీరుని తొలగించి చుట్టూ పచ్చని చెట్ల తోటి పార్కు గా ఏర్పాటు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, సీనియర్ నాయకులు బండారు నరసింహ, బత్తుల దాసు, రాజు, శ్రీను, కాలనీవాసులు, పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులే ఉపాధ్యాయులైనవేళ





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: నవంబర్:15 నల్గొండ జిల్లా అనుముల మండలం హాలియా పట్టణం శ్రీ శ్లోక స్కూల్ నందు ఘనంగా స్వ పరిపాలనపాలన దినోత్సవంజరుపుకున్నారు. విద్యార్థులు అనేకరకాల అధికారులుగా వ్యవహరించారు.ఎమ్మెల్యేగా సి హెచ్ శాన్విక, కలెక్టర్గా పి.శ్రీజ జాయింట్ కలెక్టర్గా. పి. లాస్య డి ఈ వోగా ఆర్ అశ్విత్ మరియు ఎం ఈ వో గా ఆర్. అక్షిత్ లు వారి యొక్క పాత్రలను పోషించారు. స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులుగా. వీ గ్రేసీ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ శ్లోక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ కుకుడాల ఆంజనేయులు మరియు పాఠశాల డైరెక్టర్లు గుజ్జరి నవీన్ కుమార్ కుకడాల నరేష్ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది. విద్యార్థులు ఈ ఒక్కరోజు వారు చేసినటువంటి పాలనను వారు నిజజీవితంలో ఇట్లాంటి గొప్ప స్థాయిలో ఉండాలని వారి యొక్క అనుభూతిని ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో తమకలను నిజం చేసుకోవాలని ఈ కార్యక్రమంలో శ్రీ శ్లోకా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ కూకుడల ఆంజనేయులు ప్రత్యేకంగా తెలియచేసి వారు గొప్ప స్థాయిలో ఉండాలని దేశ భవిష్యత్తులో వారి యొక్క పాత్రను పోషించాలని విద్యార్థులను అభినందించారు



# మూగ జీవాలుకూడా త్రాగలేని ఉప్పు నీరు తాగుతున్న కేసిరెడ్డిపల్లి ప్రజలు.!

ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎర్రుపాలెం శివారు కేసిరెడ్డిపాలెం గ్రామంలో ఇంటింటి పరిశీలనలో తాగునీటి సమస్యలు భయంకర స్థాయిలో ఉన్నట్లు బయటపడింది. ఇనగాలి%-%రాజుదేవర్లపాడు%-%కట్లేరు మధ్య మిషన్ భగీరథ పైప్లైన్ జాయింట్ ఏడాదికి పైగా పాడై ఉన్నప్పటికీ అధికారులు ఎలాంటి మరమ్మతులు చేయకపోవడం వల్ల ఎర్రుపాలెం మండలంలోని కేసిరెడ్డిపల్లి, కచవరం, కొత్తపాలెం, కొత్తగోపారం, రామపురం, రెమిడిచర్ల సహా పలు గ్రామాలు తీవ్రమైన తాగునీటి దుర్భిక్షంతో అల్లాడుతున్నాయి.గ్రామస్థులు వేదన వ్యక్తం చేస్తూతాగునీరు కోసం నాలుగు నుంచి ఐదు కిలోమీటర్ల దూరం వరకు వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి క్యాన్లలో నీరు మోసుకుని రావాల్సిన పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని ఆసరాగా చేసుకుని తాగునీరు వ్యాపారం చేసే కొందరు ఇష్టానుసారంగా అధిక ధరలు వసూలు చేస్తున్నారని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.కేసిరెడ్డిపల్లి గ్రామం అత్యంత దయనీయ స్థితిలో ఉంది. గ్రామంలో మూగ జీవాలు కూడా తాగడానికి ఇష్టపడని ఉప్పునీరు క్లోరైడ్ నీరు ప్రజలకు అందుతుంది. ఈ కలుషిత నీరు తాగడం వల్ల గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలు చర్మవ్యాధులు కీళ్ల నొప్పులు అనారోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్తులు రోజురోజుకు భయంతో ఆందోళనతో జీవిస్తున్నారు.అధికారులు మాత్రం సంవత్సరకాలంగా ఈ సమస్యను పట్టించుకోకుండా చేతులు జోలికే పెట్టలేని పరిస్థితి. వెంటనే స్పందించి మిషన్ భగీరథ పైపులైన్లను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసి తాగునీటి సమస్య నుండి ప్రజలను తప్పించాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.మరమ్మతులు పూర్తయ్యే వరకు గ్రామాలకి వాటర్ ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని ప్రజలు స్పష్టమైన డిమాండ్ చేశారు. సమస్య పరిష్కరించకపోతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడించే హక్కు తమకు ఉందని గ్రామవాసులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ బాధలను వెల్లడించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమేత

## శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాలు

పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి(ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లోని అమీర్ పేట గ్రామంలోని వెంకటేశ్వర ఆలయంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అందరికి మంచి జరగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# మట్టపల్లి యాదయ్య కుటుంబానికి 100 కిలోల బియ్యం అందజేసిన సుర్వి నరసింహా గౌడ్

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న తాళ్లసింగారం గ్రామంలో 2 వ వార్డులో ఇటీవల మరణించిన మట్టపల్లి యాదయ్య కుటుంబానికి శనివారం రోజున మాజీ సర్పంచ్ మరియు చౌటుప్పల్ కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్ 100 కేజీల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపల్లి శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ బాలయ్య, బొంగు లక్ష్మయ్య గ్రామ పెద్దలు దొనకొండ శీను, మట్టపల్లి యాదగిరి,నాగిళ్ల భూపాల్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ కేఫౌండేషన్మరియువిద్యేధన్ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# కస్తూర్బా గాంధీ పాఠశాలలో కంప్యూటర్ మానిటర్స్ బహుకరణ

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్:నవంబర్:15 ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తాం – ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల మండల కస్తూర్భా గాంధీ బాలికల పాఠశాలలలో ఏ కే ఫౌండేషన్, విద్యేధన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా బంధు కార్యక్రమంలో భాగంగా" అచెరాన్ సాఫ్ట్వేర్ కన్సుల్టేన్సీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో ఈరోజు విద్యార్థులకి డిజిటల్





క్లాసెస్ ఉపయోగార్థం 15 కంప్యూటర్ మానిటర్స్ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్ట్ న్యాయవాది మాట్లాడుతూ నేడు ప్రతి రంగం కంప్యూటర్ తో ముడిపడి ఉందని విద్యార్థుల కంప్యూటర్ స్కిల్స్ పెంపోందించికొని, కష్టపడి చదివి ఉన్నత స్థానాలకి చేరుకోవాలని కోరారు.విద్యేధన్ ఫౌండేషన్ సెక్రటరీ బుర్ల హరిత మాట్లాడుతూ బాలికలకి సాఫ్ట్వేర్ రంగం లో అవకాశలు మెండుగా ఉన్నాయని గోల్ ఒరియాంటెడ్ గా చదవితే భవిష్యత్ లో సాఫ్ట్వేర్ రంగం లో ఉద్యోగాలు సాధించోచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కుకడాల హైమావతి, పాఠశాల ఉపాధ్యాయుల, విధ్యేధన్ ఫౌండేషన్ మెంబర్స్ ఆశీష్, వాగ్దేవి, తనిష్కా, ఏ కే ఫౌండేషన్ మెంబర్స్ మన్నెం కోటి, రావుల రాము యాదవ్, శేఖర్ గౌడ్, గంగుల అంజి యాదవ్, బొమ్మిశెట్టి రామలింగయ్య, పులి నరేష్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజలందరిపై గోవిందుడి అనుగ్రహం ఉండాలి: కేఎల్ ఆర్

శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు తీసుకున్న లక్ష్మారెడ్డిఅమీర్ పేట గ్రామస్తులు కేఎల్ఆర్ కి ఘన స్వాగతం పలికారు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్ పేట గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి 17వ బ్రహ్మోత్సవాల్లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్తీకమాస శనివారం ఏడుకొండలవాడిని దర్శించుకోవటం అదృష్టమన్నారు. స్వామివారి అనుగ్రహం మహేశ్వరం నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సహా కాంగ్రెస్ నాయకులు కెఎల్ఆర్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోమహేశ్వరం నియోజకవర్గం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి మహేశ్వరం నియోజకవర్గంమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్యసత్తినేని వెంకట్ రామ్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్కందుకూరు మండలం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండురంగ రెడ్డిమహేశ్వరం మార్కెట్ కమిటీ సభ్యులు,కందుకూరు మండలం,మహేశ్వరం గ్రామీణ పట్టణ అధ్యక్షులు లాజర్,మరియు మహేశ్వరం నియోజకవర్గం లో వివిధ హెూదాలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,అమీర్పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు , అమీర్పేట్ గ్రామ శాఖ అధ్యక్షులు హైతాబాద్ రాజేందర్ ,ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కడల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ ...

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు తల్లాడ మండల పరిధిలో ఆ మండల మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు శనివారం పలు గ్రామాలల్లో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు...మంగాపురం గ్రామంలో ...తల్లాడ మండలం మంగాపురం గ్రామంలో పరుచూరి బసవయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు.శనివారం ఆయన దశదిన కార్యక్రమం వారి స్వగృహంలో జరిగింది.ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై బసవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి తెలియజేశారు. గూడూరు గ్రామంలో....తల్లాడ మండలం గూడూరు గ్రామానికి చెందిన వడ్డే సూరమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.శనివారం ఆమె దశదిన కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై సూరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతి వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్,ఆ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బద్రి పోచయ్య పార్దివ దేహానికి పూల మాలలు వేసి

# నివాళులర్పించిన పబ్బు రాజుగౌడ్

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త గ్రామ కోశాధికారి బద్రి పోచయ్య అకాల మరణం చెందారు.ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజుగౌడ్ బద్రిపోచయ్య పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్,మాజీ వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, మాజీ ఎంపీటీసీ కాసర్ల శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతూ నారాయణ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జువ్వి నరసింహ, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్,యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఊదరి నరసింహ, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మహేశ్వరం నియోజకవర్గంలో కేఎల్ఆర్ విస్తృత పర్యటన

జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ విజయంపై ఆనందోత్సవాలు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించారు కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. తొలుత ఉదయమే కార్యాలయానికి చేరుకున్న కిచ్చెన్న... ప్రజాసమస్యలు, పార్టీ సంస్థగత ఎన్నికలు, జూబ్లీహిల్స్ విజయంపై హస్తం నేతలతో చర్చించారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేసిన నాయకులనుఎండి అభినందించారు.అనంతరం మహేశ్వరం మండలం ఎండి తండాలో గ్రామపంచాయతీ బిల్డింగ్ కు భూమి పూజ చేశారు.అమీర్ పేటలో కొలువై ఉన్న విశిష్ట దేవాలయం శ్రీ వేంకటేశ్వర స్వామి 17వ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని దేవాధీదేవుడికి పూజలు చేశారు.ఇమామ్ గూడ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ కార్యకర్త వివాహానికి హాజరయ్యారు.సాగర్ హైవే రాగన్నగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏవీఎస్ హాస్పటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.గుర్రంగూడలో కాంగ్రెస్ సీనియర్ నేత గుర్రం లక్ష్మారెడ్డి గుండెపోటుతో మరణించటంతో నివాళి అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తర్వాత అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుని... కార్యాలయానికి చేరుకుని త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికలపై నేతలతో సుధీర్ఘంగా చర్చించారు. కేఎల్ఆర్ వెంట కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు. బండెనక బండి బయలుదేరటంతో కాన్వాయ్ అదిరిపోయింది.



# కుంట్లగూడెం గ్రామ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

" గంగాదేవి సైదులు సిపిఎం మండల కార్యదర్శి గ్రామ స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకు సిపిఎం "గ్రామీణ స్థానిక సర్వే" లో భాగంగా కుంట్ల గూడెం గ్రామంలో గుర్తించిన స్థానిక సమస్య లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు సీట్ లైట్లు ఇతర గ్రామ పంచాయితీ ఎస్ లింగోటం గ్రామ పరిధిలో ఉన్న కెమికల్ కంపెనీల పాడైన నీళ్ల సమస్య లు గ్రామంలో సర్వే చేసి గుర్తించిన సమస్యలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు రెండు లక్షల రుణమాఫీ వికలాంగుల 3000 నుంచి 6000 వితంతువులకు ఒంటరి మహిళలకు 2000 నుంచి 4000 పింఛన్ ఉపాధి హామీ కూలీలకు 12,500 మహిళలకు 2500 లు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న హామీలు అమలు చేయాలని గ్రామంలో స్థానిక సమస్యలు వలిగొండ రోడ్డు కుంట్ల గూడెం గ్రామం నుంచి సింగరాయి చెరువు మం దోల గూడెం తూర్పుగూడెం ఎంజీఎం చౌటుప్పల రోడ్డు వరకు బీటీ రోడ్డు గుంతల మయంగా మారింది దాన్ని పూర్తి చేయాలని గ్రామంలో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేయాలని గ్రామంలో దోమల సమస్యతో ప్రజలు డెంగ్యూ మలేరియా రోగాలకు గురవుతున్నారని తక్షణమే అధికారులు స్పందించి గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ( కంచర్ల) షావుకారి రాజు శాఖ కార్యదర్శి కంచర్ల రాజు గంగాదేవి లింగస్వామి ఎడ్ల కనకయ్య కంచర్ల శంకర్ గంగాదేవి రాజు కంచర్ల దినేష్ ఎడ్ల స్వామి కానుగు ఎల్లమ్మ కంచర్ల అనుప్రియ కంచర్ల అక్షయ పార్టీ సభ్యులు డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీకెమెరా ఇన్స్టాలేషన్లో ఉచిత శిక్షణ

ఎస్బీఐ ఆర్ఎస్ఈటీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక అవకాశం సాంకేతిక రంగంలో ఉపాధి అవకాశాలను పెంచేందుకు ఎస్బీఐ ఆర్ఎస్ఈటీఐ నిర్వహిస్తున్న సీసీటీవీ కెమెరా ఇన్స్టాలేషన్ %డ% సర్వీసింగ్ ఉచిత శిక్షణ ఈ నెల 14వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జరుగనుంది.13 రోజులపాటు జరిగే ఈ కోర్సులో సీసీ కెమెరాల ఇన్స్టాలేషన్, వైరింగ్, సర్వీసింగ్, ట్రబుల్షూటింగ్ వంటి పూర్తి ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వబడనుంది. ఈ కోర్సుకు 19%-%45 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న అభ్యర్థులు అర్హులు. శిక్షణ కాలంలో పాల్గొనేవారికి ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు అందిస్తామని సంస్థ నిర్వాహకులలో ఒకరైన కిషోర్ తెలిపారు .నమోదుకు వివరాలు ,97040 56522, 98493 07873 సంప్రదించాలని ఆయన అన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం16నవంబర్2025

# నిజాంపేట్ కమిషనర్ ను బదిలీ చేయాలి



-నిజాంపేట్ జెయింట్ యాక్షన్ కమిటీ నిజాంపేట్ మున్సిపల్ ప్రస్తుత గ్రేడ్ 3 స్థాయి కమిషనర్ మౌలిక వసతుల కల్పనలో విఫలం, పారిశుధ్యం డంపింగ్ యార్డ్, సివిల్ వర్క్, టౌన్ ప్లానింగ్, ఆర్థిక నిధుల దుర్వినియోగం, ప్రజలతో సంబంధాలు ఫిర్యాదులపై ఉదాసీనత పార్కులు రోడ్ల ఆక్రమణలు వంటి అంశాల్లో విఫలమైన ప్రస్తుత కమిషనర్ బదిలీ చేసి గ్రూప్ వన్ ఐఏఎస్ అధికారిని కార్పొరేషన్ కి కమిషనర్ గా నియమించి కార్పొరేషన్ను కాపాడాలని ధర్నా కోతులకి వినతిపత్రం నిజాంపేట్ కార్పొరేషన్ చైన్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇచ్చారు. ఈ సందర్భంగా నిజాంపేట్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...తెలంగాణ మున్సిపల్ చట్టం ప్రకారం కార్పొరేషన్ల కి కమిషనర్ గా నియమించాలంటే కనీస గ్రూప్ వన్ లేక ఐఏఎస్ అధికారులు కమిషనర్ గా నియమించాలి. నిజాంపేట్ కార్పొరేషన్ కి కార్పొరేషన్ కి గతంలో ఐఏఎస్ అధికారి ముగ్గురు గ్రూప్ అధికారులు ఇద్దరు గ్రూప్ టు అధికారులు కమిషనర్ గా పనిచేయడం జరిగింది. కానీ కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక ఐఏఎస్ అధికారులు కానీ గ్రూప్ వన్ అధికారిని నియమించకుండా చిన్న మున్సిపాలిటీ కి కమిషనర్ గా చేయాల్సిన ప్రస్తుత కమిషనర్ సాబీర్ అలీ కార్పొరేషన్ కు కమిషనర్ గా ఎలా నియమించారని కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి. ప్రస్తుత కమిషనర్ వచ్చాక ఉన్న కాస్త నిజాంపేట కార్పొరేషన్ పరువు మంట కలవడమే కాకుండా పరిపాలన గాడిద తప్పడం కార్పొరేషన్ పూర్తిగా దివాళి తీసి కనీస అవసరాలు కూడా తీర్చలేని కమిషనర్ గా ముద్ర వేసుకోవడం కాకుండా ఒకవైపు మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ లేకపోవడం ప్రస్తుత కమిషనర్ ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ, తన వర్గం వరకే కాంట్రాక్టులు మరియు తన వర్గం వారిని ఉద్యోగులుగా బదిలీలో తెచ్చుకొని ఉన్నతమైన పోస్టులు ఇస్తూ కార్పొరేషన్ లో వర్గ విభజన తీసుకొచ్చాడు.రెండుసార్లు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు పొందిన కార్పొరేషన్ లో ఎక్కడ చూసినా పరిశుభ్రత లేకుండా అపరిశుభ్రమైన కార్పొరేషన్ ఏర్పడడానికి కారణంబోతులైన ప్రస్తుత కమిషనర్ను తక్షణమే మార్చివేసి ఐఏఎస్/గ్రూప్1 అధికారులను నియమించాలని డిమాండ్ చేస్తున్నాం.అతి త్వరలో కలెక్టర్ /సిడిఎంఏ ఆఫీస్ ముందు కార్పొరేషన్ ప్రజలతో కలిసి కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, డాక్టర్ రాజు, అమలేశ్వరి, మల్యాల రమణి, రామచంద్రనాయక్, మేకల నగేష్, శ్రీనివాస్ గౌడ్, పులి బలరాం, కత్తి భీమరాజు, ఆంజనేయులు,చందు, అరుణ్ రావు, నర్సింగ్, సాయి కృష్ణారెడ్డి, అశోక్ నాయక్, మాధవరావు, శ్రీనివాస్, ఈశ్వర్ రెడ్డి,రాజు, హనుమయ్య, వీహెచ్పీ నేత వెంకటేష్, రామకృష్ణారెడ్డి, నరేష్ గుప్తా, లానా, నరోతం రెడ్డి, పాండు, బృందావన్ కాలనీ చంద్రశేఖర్, సాయి కృష్ణ కాలనీ సురేష్, వినోద్ నాయక్, శ్రీధర్ వారి మిత్రమండలి వివిధ కాలనీల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# టిఆర్పీ సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులను

సన్మానించిన తీన్మార్ మల్లన్నవట్టే జానయ్య యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 15)సూర్యాపేట: తెలంగాణ రాజ్యాధికార పార్టీ సూర్యపేట జిల్లా అధ్యక్షుడిగా మామిడి అంజయ్య, ప్రధాన కార్యదర్శి గా మీర్ అక్బర్ ఇటీవల నూతనంగా ఎన్నికైన సందర్భంగా టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ లో శనివారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను మర్యాదపూర్వకంగా కలవడంతో నూతన కమిటీని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తీన్మార్ మల్లన్న, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్పీని బలోపేతం చేసేలా జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరి శంకర్ గౌడ్, జిల్లా నాయకులు ఆవుల అంజయ్య యాదవ్, బొల్లె సైదులు, తగుళ్ల జనార్ధన్, బూర కిరణ్, మామిడి ఉదయ్, ఏర్పుల రాజు, బంగారి అనిల్, తదితరులు ఉన్నారు.



# దాతృత్వం చాటుకున్న ధర్మోజి గూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు

మృతని కుటుంబానికి 18 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేతచౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ కోశాధికారి బద్రి పోచయ్య గురువారం రాత్రి అకాల మరణం చెందారు.గ్రామ కాంగ్రెస్ నాయకులు వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం 13 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకుల సహకారంతో 5000 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి సహకారంతో మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు జువ్వి నరసింహ, బ్లాక్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు ఊదరి శంకర్ ,యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఊదరి నరసింహ, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో తీవ్రవాదం కొత్తదారుల్లో ప్రారంభం కావడం

# దురదృష్టకరం - శ్రీరాములు అందెల



సామాజిక భద్రత మనందరి ప్రధమ కర్తవ్యం - శ్రీరాములు అందెల(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:)ఢిల్లీ మరియు శ్రీనగర్‌లో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు స్పందించారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో శ్రీరాములు మాట్లాడుతూ దేశ భద్రత మన అందరి సామాజిక బాధ్యత అని.... దేశంలో తీవ్రవాదం కొత్త దారుల్లో ఆరంభం కావడం దురదృష్టకరమని, ఉన్నతమైన వృత్తిలో ఉన్నవారు కూడా ప్రజల ప్రాణాలను హరించడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు నియోజకవర్గంలో ఉన్న ప్రజలందరూ తగు ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కోరుతూ మన పరిసరాల్లో, కాలనీలలో, గ్రామాల్లో అపరిచిత వస్తువులు, అనుమానాస్పద వ్యక్తులపై అప్రమత్తంగా ఉండటం ప్రతి పౌరుడి కర్తవ్యం అన్నారు. మన మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో అనాధికారికంగా విదేశీ వలసదారులు అక్రమంగా నివసిస్తున్నారు అనే అనుమానాలు ఉన్నాయని....ఈ నేపథ్యంలో, మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని కాలనీ అధ్యక్షులు, సంఘ ప్రతినిధులు, మరియు ప్రజలంతా కలిసి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ సదస్సుల్లోభద్రతపై ప్రజల్లో అవగాహన పెంచడం అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలిఅనుమానాస్పద విషయాలను సంబంధిత అధికారులకు ఎలా తెలియజేయాలి కాలనీలు, పంచాయతీలు స్థాయిలో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేయడంవంటి అంశాలపై చర్చించి, సమిష్టిగా చర్యలు తీసుకుంటే మన సమాజం మరింత సురక్షితంగా ఉంటుందన్నారు.మన దేశ భద్రత %-% మన బాధ్యత.మన మహేశ్వరం నియోజకవర్గాన్ని మన చేతులలో భద్రంగా ఉంచుకుందాం.

# లింగాల మండలంలో విజయవంతంగా సాగుతున్న ఉచిత కంటి పరీక్ష--శస్త్రచికిత్స శిబిరం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట. :- లింగాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న ఉచిత కంటి పోర వైద్య శిబిరం ఏడు రోజులుగా విజయవంతంగా కొనసాగుతోంది. అనూష ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత అండపల్లి జలంధర్ రెడ్డి సహకారంతో, శంకర నేత్రాలయం, చెన్నై వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడుతోంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి నిపుణులు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి అక్కడికక్కడే శస్త్రచికిత్స చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 800 మందికి కంటి పరీక్షలు, అలాగే 50 మందికి విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తయ్యాయి. శస్త్రచికిత్స పొందిన వారికి ఉచితంగా అద్దాలు, మందులు అందజేయడం జరుగుతోంది. ఈ అవకాశాన్ని లింగాల మండల ప్రజలు తప్పక వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అలేక, డాక్టర్ బన్సాలా, శంకర నేత్రాలయం కోఆర్డినేటర్ రాజు రేనయ్య తదితరులు పాల్గొన్నారు.



## గ్లోబిట్ సమ్మిట్ 2025 విద్యుత్ పనులను

# పర్యవేక్షించిన చిలుకమర్రి చక్రపాణి

టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ కమర్షియల్ డైరెక్టర్ చిలుకమర్రి చక్రపాణి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని ఫోర్త్ సిటీలో వచ్చే నెల డిసెంబర్ 8,9 తేదీల్లో జరగనున్న గ్లోబిట్ సమ్మిట్%-%2025 సదస్సుకు సంబంధించిన విద్యుత్ ఏర్పాట్లను టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ కమర్షియల్ డైరెక్టర్ చిలుకమర్రి చక్రపాణి పరిశీలించారు.మహేశ్వరం 400 కెవీ సబ్ స్టేషన్, మీరఖాన్ పేట్ 33 కెవీ సబ్ స్టేషన్, నూతన ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు సహా జరుగుతున్న పనులను పరిశీలించి అవసరమైన సూచనలు చేసినట్లు కందుకూరు డివిజనల్ ఇంజనీర్ గోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్‌తో పాటు సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీరామ్ మోహన్,ఏడిఈ. శంకర్,ఏ.ఈ వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వాములకు అన్న సంతర్పణ కార్యక్రమం

# నిర్వహించిన రాజేంద్ర ప్రసాద్ రెడ్డి

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అయ్యప్ప స్వామి నిత్య అన్న సంతర్పణ కార్యక్రమములో బాగంగా అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నదానం కార్యక్రమము నిర్వహించడం జరుగుతుంది. 6.వ వరోజు అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించిన బైరెడ్డి పద్మావతి కుమారుడు బైరెడ్డి రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్న సంతర్పణ కార్యక్రమము నిర్వహించడం వారి పూర్వ జన్మ సృక్రుతం అని వారి అదృష్టంగా భావించారు.వారి కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్ల వేళల ఉండాలి అని ఆయురారోగ్యాలతో,అష్ట ఐశ్వర్యాలు,అయ్యప్ప స్వామి ప్రసాదించాలి అని మనసారా అయ్యప్ప స్వామి మాలదారులు మరియు శివదీక్ష మాలదారులు కోరుకుంటున్నారు ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్ సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్ కళ్ళెం నాగరాజు గౌడ్ చెవగొని మహేష్ గౌడ్ వరగంటి వెంకటేష్ గౌడ్ స్వాములు మార్గం శేఖర్ యాదవ్ అందొజు సన్నిధ్ చారి పోల్దాస్ రాజు చెరుకు రాము గౌడ్ దాసరి మురళిస్వామి చెవగొని గణేష్ గౌడ్ బందరపు శివగౌడ్ చెరుకు చైతన్న తోర్పునూరి సాయి, సాయిలుగౌడ్ శివ ప్రసాద్ గౌడ్ మరియు ఆలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి ఆలయం కమిటి మెంబెర్స్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిసర రాజకీయ నాయకులు పారిశ్రామిక వేత్తలు తదితరులు పాల్గొన్నారు.



# కపా స్ కిసాన్ యాప్ తో దళారుల మోసాలకు చెక్.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): పత్తి రైతులు దళారుల బారిన పడకుండా ఉండేందుకు కాపాస్ కిసాన్ ,యాప్ ను, సద్వినియోగం చేసుకోవాలని మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు (ఏ డి ఏ) బి .వేణుగోపాల్ సూచించారు.మర్రిగూడ మండలంలోని కమ్మ గూడెం, తమ్మడపల్లి, ఎరుగండ్లపల్లి, గ్రామాలలో రైతుల కోసం స్లాట్ బుకింగ్ పై అవగాహన కల్పించారు .యాప్ లో బుక్ చేసుకొని నేరుగా సిసిఐ కేంద్రాలలో విక్రయించుకోవచ్చని వివరించారు .ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ సహాస్, ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.

# మోదీ గారి చిత్రపటం తొలగింపుబడంగ్‌పేట్‌లో అలజడి!

కమిషనర్ వ్యవహారం పూర్తిగా వివక్షపూరితం బీజేపీ గగ్గోలు (ప్రజాగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాన్ని కమిషనర్ తొలగించడం, అలాగే ఆయన జన్మదిన శుభాకాంక్షల కోసం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను 24 గంటలు పూర్తికాకముందే తొలగించడయస్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, ఆగ్రహానికి దారితీసింది.బీజేపీ శ్రేణులు మరియు స్థానిక ప్రజలు కలిసి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేసిన మోదీ చిత్రపటాన్ని అకస్మాత్తుగా తొలగించడయ పూర్తిస్థాయి రాజకీయ వివాదానికి కారణమైంది.కమిషనర్ వ్యవహారశైలికి నిరసనగా మోదీ చిత్రపటం మళ్లీ ఏర్పాటుకమిషనర్ వివక్షాత్మక వైఖరికి తీవ్ర నిరసనగా, స్థానిక ప్రజలు మరియు బీజేపీ నాయకులు కలిసి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో మోదీ చిత్రపటాన్ని మళ్లీ ఏర్పాటు చేశారు.దేశ ప్రధానమంత్రిపై ప్రజల్లో ఉన్న గౌరవాన్ని దెబ్బతీసేలా నిర్ణయాలు తీసుకోవడం సహనం చెరిపేసే చర్య అని అన్నారు."కాంగ్రెస్ ఒత్తిళ్లకు లొంగి పనిచేస్తున్న కమిషనర్" %-% బీజేపీ ఆరోపణ మోదీ ఫ్లెక్సీలు 24 గంటలు పూర్తికాకముందే తొలగించగా, ఇతర నాయకుల ఫ్లెక్సీలు రోజుల తరబడి అలాగే ఉంచడయపరిపాలనలో పాక్షికతకు బహిరంగ నిదర్శనం అని బీజేపీ మండిపడింది.బీజేపీ బడంగ్‌పేట్ అధ్యక్షులు రాలగూడం రామకృష్ణారెడ్డి ,మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంయుక్తంగా పేర్కొన్నారు: "మున్సిపల్ కమిషనర్ నిష్పాక్షిక అధికారిలా కాకుండా కాంగ్రెస్ నాయకుల ఒత్తిడులకు లోనై నిర్ణయాలు తీసుకుంటున్నారు. మోదీ చిత్రపటం తొలగించడం, ఫ్లెక్సీలను వేగంగా తొలగించడయదేశ ప్రధానమంత్రికి చేసిన అవమానం. ఇలాంటి చర్యలను ప్రజలు సహించరు" అని పేర్కొన్నారు.ఎవరి ఆదేశాలపై మోదీ గారి చిత్రపటం తొలగించబడింది?ఫ్లెక్సీలపై సమాన నిబంధనలు ఎందుకు అమలు చేయలేదు?కమిషనర్ నిష్పాక్షికత ఎక్కడ?"పరిపాలనలో నిష్పాక్షికత తప్పనిసరి" %-% బీజేపీ హెచ్చరికదేశ ప్రధానమంత్రిపై ప్రజల గౌరవానికి భంగం కలిగించే నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీజేపీ తీవ్రంగా పేర్కొంది.భవిష్యత్తులో ఇలాంటి వివక్షాత్మక చర్యలు పునరావృతం కాకుండా అధికారులు నిష్పక్షికంగా పనిచేయాలని బీజేపీ స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్,ప్రధాన కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, ముల్లిధర్ రెడ్డి,సీనియర్ నాయకులు రేసు నరసింహారెడ్డి,ఉపాధ్యక్షులు క్యారాగారి అరవింద్,అగ్రిసెట్టి సైదులు ఏ. యాది రెడ్డి,రామాచారి, మురళీధర్ రెడ్డి, సతీష్ నంద, కిరణ్ రాజ్, మధుతేజ,అఖిల్, కృష్ణ యాదవ్, మల్లేష్,సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.









# ఈనెల 16 నుండి 24 వరకు ఉపాధి హామీ సామాజిక తనిఖీ

వలిగొండ నవంబర్ 15 ప్రజా గొంతు ప్రతినిధి ఉపాధి హామీ సామాజిక తనిఖీలు ఈనెల 16 నుండి 24 వరకు నిర్వహించబడతాయని వలిగొండ మండల ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తనిఖీలను సజావుగా నిర్వహించుటకు గాను రికార్డులను తనిఖీ బృందాలకు అప్పజెప్పడం జరిగిందన్నారు. ఉపాధి హామీ ఏపీవో పంచాయతీ కార్యదర్శులు తో శనివారం సమావేశం నిర్వహించడం జరిగింది. మొదటి విడతగా ఈనెల 16 నుండి 24 వరకు సామాజిక తనిఖీ నిర్వహించే గ్రామాలు 16న అరూర్ దుప్పల్లి గోపరాజు పల్లి నాగారం సుంకిశాల లింగరాజుపల్లి నర్సాయిగూడెం పైల్వాన్ పురం రెడ్ల రేపాక నర్సాపురం లోతుకుంట రెండో విడత కార్యక్రమం తనిఖీ బృందం తెలియజేస్తారని ఎంపీడీవో జలంధర్ రెడ్డి తెలిపారు



# నూతనవధూవరులనుఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి

వలిగొండ నవంబర్ 15 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన పబ్బు కిష్టయ్య గౌడ్ కుమారుడు జయచందరు గౌడ్ మానస వివాహానికి భువనగిరి మాజీ శాసనసభ్యులు పైల్ల శేఖర్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో వెంకటాపురంమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కిరణ్ రెడ్డి మాజీ ఎంపీటీసీ రమేష్ మాజీ సర్పంచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# 2 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలి. ప్రభుత్వాన్ని కోరుతున్నాం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా కొంతక న్యూస్ నవంబర్/15 ఎం.హెచ్.ఎస్.ఆర్.బి. ఇటీవల కాలంలో నిర్వహించిన ఎంపీహెచ్ఏ డబ్ల్యు. (ఎఫ్), ల్యాబ్.టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్స్ ఫలితాలను వెంటనే వెల్లడించాలి. 7 నెలల పి ఆర్ సి.బకాయిలను వెంటనే చెల్లించాలి. :అశ్వాపురం మండలం,2 నెలల వేతనాలను చెల్లించడంతోపాటు ప్రతినెల 1వ తేదీనే జీతాలు చెల్లించాలి, కానీ ఈరోజు వరకు చెల్లించని యడల ది. 17-11-2025 నుండి నిరవధిక సమ్మె చేస్తామని ముందుగా లిఅశ్వాపురం మండల ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ సంకీర్తన సమ్మె పత్రం అందజేసిన ఏఎన్ఎం మరియు ఎం ఎల్ హెచ్ పి.ల, ఏఐటీయూసీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలం నుండి నేషనల్ హెల్త్ మిషన్ పనిచేస్తున్న ఉద్యోగుల జీతాలకు సంబంధించిన విషయంలో తరచుగా జాప్యం జరుగుతుంది. ఒకవైపు రెగ్యులర్ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటవ తేదినే గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు విడుదల చేస్తున్నారు. కానీ తక్కువ జీతానికి పనిచేస్తున్న కాంట్రాక్ట్ %ఁ% ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం ప్రతినెలా ఒకటవ తేదీన జీతాలు అందడం లేదు. ఒకవైపు శాలరీ విషయంలో వారు తీవ్రమైన వివక్షతను ఎదుర్కొంటున్నారు. ఇదే సమయంలో జీతాలు చెల్లించడంలో కూడా ఇంత వివక్షలో చూపడం ఏమాత్రం సమంజసం కాదనేది మా అభిప్రాయం. ప్రతినెల వారు చెల్లించవలసిన ఈఎంఐ. లు పెండింగ్లో పడి చెక్కు బౌన్స్ అవుతున్నాయి. తద్వారా వారి యొక్క సి.బి.ఐ.ఎల్. స్కోర్ పడిపోతుంది. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పర్సనల్ లోన్ తో పాటు ఇతర టోన్స్ ఏదేని గ్యారంటీలోనే ఇస్తున్నారు. ఇటువంటి సమయంలో వారి యొక్క .స్కోర్ తగ్గినయెడల మరలా వారు లోన్ తీసుకోవడానికి అనర్హులు అవుతారు. వారి అత్యవసరమైన సమయంలో వారు తీవ్ర ఇబ్బందుల పడే అవకాశం ఉంది. సెప్టెంబర్, అక?



# జూబ్లీహీల్స్ గెలుపు బీసీల గెలుపు

టిబీసి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణ పిళ్ళై ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 16)సూర్యాపేట, నవంబర్ 15 : హైద్రాబాద్ జూబ్లీహీల్స్ ఉప ఎన్నికల్లో బీసీ అభ్యర్థి వల్లాల నవీన్ గెలుపు యావత్ బీసీల గెలుపని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ప్రెసిడెంట్ వసంత సత్యనారాయణపిళ్ళై అన్నారు. జూబ్లీహీల్స్ ఉప ఎన్నికల్లో బీసీ అభ్యర్థి నవీన్ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీసీ సంక్షేమ సంఘం, మహిళా ఐక్య పోరు ఆధ్వర్యంలో శనివారం స్థానిక మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేసి మాట్లాడారు. ఉప ఎన్నికల్లో బీసీలకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలంతా ఏకమై గెలిపించుకున్నారని అన్నారు. బీసీలు రాష్ట్రంలో 42శాతం రిజర్వేషన్ల కోసం పోరాడేందుకు ఇది స్ఫూర్తినిస్తుందన్నారు. బీసీలు ఇక ముందు ఐక్యంగా ఉండి 42శాతం రిజర్వేషన్ సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కంచుకొమ్ముల వెంకట్, బయ్య మల్లీఖార్జున్, కొమ్ము వెంకన్న, శ్రీకాంత్యాదవ్, ముజఫరుద్దీన్, మహేష్, కౌసల్య, అనసూయ, సారగండ్ల వెంకటమ్మ, కొండ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసుల ఆత్మ గౌరవ పతాకం ,"బిర్సా ముండా".. స్థానిక ఎమ్మార్వో: మణిధర్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/15స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం నాడు ఎమ్మార్వో మణిధర్ ఆధ్వర్యంలో గిరిజనుల ఆరాధ్య దైవం, జన్ జాతీయగౌరవ్ దివస్ బాగంగా బిర్సా ముండా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మణిధర్ మాట్లాడుతూ,1875 నవంబర్ 15న జార?ండ్ ప్రాంతంలో ఉలిహాట్ గ్రామంలో జన్మించారని,1894 లో ఆగ్లేయుల దోపిడి దారులకు వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించారని ,తన అనుచరులతో కలిసి ఆగ్లేయుల ఆస్తులను కొల్లగొట్టి బ్రిటిష్ వారికి సింహ స్వప్నం గా తయారయ్యాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

# స్ఫూర్తి ప్రదాత "బిర్సాముండా"



మండల కేంద్రంలో బిర్సా ముండా జన్మదిన వేడుక జయప్రదంభద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుకు న్యూస్ నవంబర్/15 ఆదివాసీ జేఏసీ మండల అధ్యక్షుడు: కల్లూరి నరసింహారావు.

అశ్వాపురం:మండల కేంద్రంలో గల చింతిర్యాల క్రాస్ రోడ్డు నందు ఆదివాసీ కార్యాలయంలో ఆదివాసిల ముద్దుబిడ్డ, స్ఫూర్తి ప్రదాత బిర్సంముండే 150 వ జయంతి వేడుకలను ఆదివాసీ జేఏసీ తరుపున మండల అధ్యక్షుడు కల్లూరి నరసింహారావు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,పట్టమని పాతికెళ్ళుయినా రాకముందే ఆగ్లేయులపై పిడికిలి బిగించి పోరాటం చేసిన యోధుడు బిర్సాంముండా అని,భారత ప్రభుత్వం నవంబర్ 15 తేదీన ఆయన జయంతి సందర్భంగా జన్ జాతీయ గౌరవ్ దివస్ గా ప్రకటించిందని,బిర్సాముండా 1875 లో జార?ండ్ ప్రాంతంలో ఉలిహాట్ గ్రామంలో జన్మించి 1894 లో ఆగ్లేయుల పై తన బృందం తో పోరాటం చేసి వారి ఆస్తులను కొల్లగొట్టి బ్రిటిష్ వారికి సింహ స్వప్నం గా తయారయ్యాడని తెలిపారు. 1990,జూన్ 9న ఆయన జైల్లో తుది శ్వాస విడిచారు. బ్రిటీష్ వారి విష ప్రయోగం వలన ఆయన మృతి చెందినట్టు ఆధారాలు చెపుతున్నాయని అన్నారు.గిరిజన వీరులు స్వాతంత్రం కోసం తమ సంప్రదాయాల పరిరక్షణ కోసం పోరాడారని ఆ పోరుబాటలో బిర్సా ముండా, కొమరం భీం,అల్లూరి సీతారామరాజు,కుడుముల పేద బయన్న,చెంచు మల్లు దొర, ఘటం దొర,వంటి వారు తమ ప్రాణాలను పణంగా పెట్టారని ,అయినప్పటికీ కొందరి త్యాగాలకు చరిత్ర లో సరైన స్థానం దక్కలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోకల చంద్రశేఖర్, ఆదివాసి సీనియర్ నాయకులు చాప మూతయ్య, బండ్ల మునేశ్వరరావు, బోడిక వెంకటేశ్వర్లు,పోడియం అనిల్, చింత వెంకటేశ్వర్లు యువత తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం16నవంబర్2025

## బద్రి పోచయ్య పగిళ్ల గిరయ్య మృత దేహాలకు నివాళు లర్పించిన ఆకుల ఇంద్రసేనారెడ్డి




చౌటుప్పల్(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం ధర్మోజీ గూడెం గ్రామం లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్రి పోచయ్య, పగిళ్ల గిరయ్య లు మృతి చెందారు,వారి మృతదేహాలకు నివాళులు అర్పించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి.కాంగ్రెస్ పారీ సినియర్ నాయకులు బత్తుల శ్రీహరి యువజన అధ్యక్షులు రాచకొండ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు పై అవగాహన సదస్సు.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మ(రిగూడ): కూదా బాక్షి పల్లి లో రైతు సేవ సహకార బ్యాంకు వ్యవసాయ ఉద్యాన వన శాఖల,ఆధ్వర్యంలో శనివారం ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు జరిగింది .ఉద్యాన వన అధికారి రావుల విద్యాసాగర్ రావు ఆయిల్ ఫామ్ సాగు పద్ధతులు పంట లాభాలు గుర్తించి రైతులకు వివరించారు. ముఖ్యంగా ఎస్సీలకు పూర్తి స్థాయిలో సఫ్ స్డి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ బాలెం నరసింహ, సీఈవో మధు సహా పలువురు అధికారులు రైతులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రిజానారెడ్డిమరియుదేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:15హైదరాబాద్, మన్సూరాదులో నల్లగొండ జిల్లా హాలియా పట్టణానికి చెందిన రామకృష్ణారెడ్డి నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పెద్దలు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య, చింతపల్లి మండల ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్, రాజేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎండి తండా గ్రామపంచాయతీ

### నూతన భవనానికి శంకుస్థాపన కేఎల్ఆర్



మహేశ్వరం మండల్ మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు అంగోత్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో భూమి పూజ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని ఎండి తండా గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తో పాటు ఈ యొక్క కార్యక్రమంలో మండల మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆంగోత్ గోపాల్ నాయక్ అధ్యక్షతన ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో పాల్గొన్న ఏనుగు జంగారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు దసరా నాయక్ గ్రంథాలయ డైరెక్టర్ సేవియా నాయక్ బూత్ అధ్యక్షుడు హరి సింగ్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ నాగేందర్ రవి వర్తుల రఘుపతి మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారు గల్లా లాజర్ శివగంగా చైర్మన్ అల్లే కుమార మాజీ ఎంపీపీ సునీత అంధ్యానాయక్ ఏఎంసి డైరెక్టర్ అల్లే బిక్షపతి మండల్ యూత్ అధ్యక్షుడు రాజు మాజీ సర్పంచ్ రాజు నాయక్ అంగోత్ వినోద్ నాయక్ నేనావత్ గోవింద్ నాయక్ సురేందర్ హనుమంతు ప్రభువు రామవత్ మోహన్ రామవాత్ గోపాల్ భాగ్య చేన్య మధు దేవేందర్ జగన్ రామావత్ రవి ఆంగోత్ హరిసింగ్ అంగోత్ గోపాల్ మేఘ వత్తు హరి గణేష్ తేజ అంజి గోపి శీను బన్సీ భాస్కర్ రమేష్ రామ్లా శివ ఆర్ శీను కె రాములు కే మైసయ్య పి చందు ఏ రాకేష్ జి రాకేష్ ఏ అరుణ్ యొక్క కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది



## చిన్నారుల కన్నీళ్లను తుడిచిన సుమన్ టీవీ వీడియో

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి చేవెళ్ళ స్థానికులు, చేవెళ్ళ మీడియా ద్వారా చిన్నారులకు సహాయం ( ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:)చేవెళ్ల బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన ఇద్దరు చిన్నారుల కోసం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముందుకు వచ్చి ఉదారత చూపారు. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందప్ప, లక్ష్మీ దంపతులు అమానుష ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుమార్తెలైన భవానీ, శివలీల అనాథలయ్యారు. ఈ ఘటన వివరాలు "చేవెళ్ల న్యూస్" వాట్సాప్ గ్రూపులో సుమన్ టీవీ వీడియో చూసి చర్చకు రావడంతో చిన్నారుల పరిస్థితి అందరినీ కలిచివేసింది. పరిస్థితిని తెలుసుకున్న కార్తీక్ రెడ్డి పిల్లల భవిష్యత్తు, చదువు, సంరక్షణ కోసం రూ.2లక్షల ఆర్థిక సహాయం అందించారు. అలాగే చేవెళ్ల ప్రజలందరూ కూడా మీడియా రిపోర్టర్లు ముందుకు వచ్చిమీ సేవా కార్యక్రమం చేశారు. గ్రూప్ సభ్యులతో పాటు స్థానిక ప్రజల ప్రశంసలను పొందుతోంది. ఇలాంటి మానవీయ స్పందన సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. చిన్నారుల భవిష్యత్తుకై మరింత మంది ముందుకు రావాలని "చేవెళ్ల న్యూస్" గ్రూప్ తరఫున పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. అదే సమయంలో వారి తరఫున కార్తీక్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా గోవర్ధనచారి గురుస్వామి 18వ పడి ఇరుముడి..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/15 అశ్వాపురం మండలం.మల్లెలమడుగు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ%శీ% లో 41 రోజులపాటు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మాల ధరించి నిష్టతో ఒక్క పొద్దులు ఉండి ఈరోజు శబరిమలైకి ఇరుముడి ధరించి శబరిమలై కి బయలుదేరిన అయ్యప్ప స్వాములు గురుస్వామి గోవర్ధన చారి 18వ పడి ప్రత్యేక ఇరుముడి కార్యక్రమం ఘనంగా సాగింది అయ్యప్ప స్వాముల ఇరుముడి నేపథ్యంలో అయ్యప్ప శరణ ఘోషతో ఆలయ పరిసరాలు భక్తి పార్వశంతో అయ్యప్పస్వామి మాలధారణ భక్తుల ఇరుముడి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గోవర్ధన చారి గురు స్వామి అమ్మ టికెట్ రా శీను గురు స్వామి. చింతపట్ల వెంకటేశ్వర్ల గురు స్వామి. ఈ సాములతో తోపాటు నెల్లిపాక బంజర స్వాములు మల్లెల మడుగు మొండికుంట స్వాములే ఇరుముళ్ళు మల్లెల మడుగు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో సుమారుగా 19 మంది అయ్యప్ప స్వాముల ఇరుముళ్ళు కట్టుకొని శబరిమలైకి బయలుదేరిన భక్తులు ఇరుముడి కార్యక్రమానికి పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులు




## భరోసా సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు.

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టులో స్టూడెంట్ కౌన్సిలర్ మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కే ఎస్ డి రాజు ఆధ్వర్యంలో భరోసా సేవలు, సి టీం మరియు చైల్డ్ మ్యారేజ్ 100 డయల్ గురించి ఉమెన్ ఎస్సై తారక మరియు కోఆర్డినేటర్ శివాని విద్యార్థులకు పై అంశాల గురించి సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడుల గురించి వాటిని ఎదుర్కొనే విధానాల గురించి ఉమెన్ ట్రాఫికింగ్ లో భాగంగా విద్యార్థులను చైతన్యవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకు బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు . మండల కాంగ్రెస్పార్టీకార్యాలయంలో

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 15 : వ్యవసాయ శాఖ మంత్రివర్యులు మన ప్రియతమ నేత తుమ్మల నాగేశ్వరావు పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకుని జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య మాట్లాడుతూ,ఉమ్మడి ఖమ్మం జిల్లా ను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనదైన శైలిలో అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలోబీసీ సెల్ అధ్యక్షుడు బచ్చు వెంకటరమణ, మల్లెలమడుగు గ్రామ అధ్యక్షులు బారాజు సంపత్, మాదినేని రాంబాబు, గుర్రం చెన్నయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు మోసిన్, అశ్వాపురం మాజీ సర్పంచ్ పూనం కోటయ్య, గొల్లగూడెం మాజీ సర్పంచ్ తోట.సత్యనారాయణ, వేముల విజయ్, శశికాంత్ ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు

## భూమికోసం భుక్తి కోసం ఆదివాసి విముక్తి కోసం బిర్సా పోరాటం చిక్కిరి శ్రీకాంత్




ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండాకి ఘన నివాళి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకల సందర్భంగా జార?ండ్ రాష్ట్రంలో జన్మించిన బిర్సా ముండా నవంబర్ 15 1875 తేదీన జన్మించారు అరాచకమైన పాలన బ్రిటిష్ పాలన నడుస్తున్నటువంటి తరుణంలో బ్రిటిష్ వారిని అడవుల్లో ఉన్నటువంటి ఆదివాసుల పైన అనేక అఘాయిత్యాలు చేసిన సందర్భంలో శిస్తు పేరిట ఆదివాసి మహిళపై అరాచకాలను సృష్టిస్తున్న అన్ని పరిమాణాలకు వ్యతిరేకంగా నాడు బిర్సా ముండా ఆదివాసుల గౌరవం కోసం ఆదివాసుల హక్కు కోసం బ్రిటిష్ వారిని వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభించారు భారతదేశంలో బ్రిటిష్ వారికి మొట్టమొదటిగా వ్యతిరేక పోరాటాన్ని ప్రారంభించిన వారిలో బిట్స్ ఆ ముండా యొక్క స్ఫూర్తి అందరూ ఆదర్శప్రాయంగా తీసుకుంటారని తెలియజేస్తూ అతని ఆశయాల సాధన కోసం ఆదివాసులంతా ఏకమై ఆదివాసుల హక్కులను అడవి సంపదను ఈ పక్ళతిని సంరక్షించేందుకు బాధ్యత మనదని సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది



## గ్రామ పరిపాలనలో మహిళలు ముందంజలో ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ గ్రామ పరిపాలనలో మహిళలు ముందంజలో ఎలక్షన్ కార్యక్రమంలో పాల్గొనాలని రెండు రోజులు శిక్షణా కార్యక్రమం జరిగింది ఈరోజు మొదటి రోజు శిక్షణలో భాగంగా, బోస్కో సేవా కేంద్ర , హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో పరిపాలన అభివృద్ధిలో మహిళా పాత్ర అనే అంశంపై గ్రామస్థాయిలో ఎలక్షన్లో పాల్గొననున్న మహిళ నాయకులను అవగాహన సదస్సును , గోవిందాపురం ఏఎల్సి సెంటర్ వేదిక లో నిర్వహించడం జరిగింది. పరిపాలన అభివృద్ధిలో మహిళా పాత్ర పై రాబోవు పంచాయతీ ఎలక్షన్లో మహిళా పాత్ర పై అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రీజనల్ కోఆర్డినేటర్ సోదా బత్తిన అంబేద్కర్ మాట్లాడుతూ పరిపాలన అభివృద్ధిలో మహిళా పాత్ర పై వివరించారు పురుషులు మహిళలతో సమానంగా అభివృద్ధి చెందుతూ గ్రామస్థాయిలో పరిపాలనలో కూడా మహిళలు ఎదగాలని చెప్పి ఆకాంక్షించారు అంతేకాకుండా ఎఫెక్ట్ సంస్థ ప్రతినిధి సురేష్ గారికి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరిస్తూ గుడ్ గవర్నెన్స్ , నాయకత్వ లక్షణాల పైన అవగాహన కల్పించి ముఖ్యంగా మహిళలు రాజకీయ రంగంలో పైకి రావడానికి పురుషుల పాత్ర కూడా ముందు ఉంటుందని దీంట్లో పురుషులు కూడా సహకరించాలని కోరారు, గ్రామస్థాయిలో రాజకీయంలో మహిళలు పాల్గొని వారి యొక్క ప్రాథమిక హక్కులు విధులు భంగం కలగకుండా మహిళలు ముందుకు వెళ్లే విధంగా పురుషులు వారికి తోడ్పాటు అందించాలని చెప్పి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే కరుణ ఎఫర్ట్ కోఆర్డినేటర్, లక్ష్మీకాంతం మాస్ డైరెక్టర్, బి ఎస్ కే ప్రతినిధులు జై శిరీష, గోపి బోనకల్ మాజీ ఎంపీపీ శ్రీమతి పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా

## అయ్యప్ప స్వామి మహా పడిపూజ

కుత్బుల్లాపూర్ నవంబర్ 15 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో అయ్యప్ప స్వామి మహాపడిపూజ ఆధ్యాత్మిక సంబరంగా మారుమ్రోగింది. బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి మహాపడిపూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. యాభన్నగారి మల్లారెడ్డి వారి కుమారుడు యాభన్నగారి భరత్ నందన్ రెడ్డి (కన్నె స్వామి) ఆధ్వర్యంలో నందన్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా ఈ పూజను నిర్వహించారు. మాన్యశ్రీ బాబు గురుస్వామి, రాముగురుస్వామి కరకములచే నార్సింగి నర్సింగ్ రావు గురుస్వామి భజనతో వందలాది అయ్యప్ప స్వాములు పాల్గొని మహా పడిపూజలు నిర్వహించారు. ఈ పూజామహోత్సవానికి సుభాష్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సూపరిడెంట్ ఆఫ్ పోలీస్ సుదర్శన్, జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ నర్సింగ్ రావు లు పాల్గొని పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం వందలాది మంది అయ్యప్ప స్వాములకు ఆల్పాహారం ఏర్పాటు చేశారుఈ సందర్భంగా మాన్యశ్రీ బాబు గురుస్వామి, రాము గురుస్వాములు మహాపడిపూజ విశిష్టతలను వివరించారు. అయ్యప్ప మహా పడిపూజ అనేది అయ్యప్ప స్వామికి నిర్వహించే అత్యంత పవిత్రమైన భక్తితో కూడిన పూజ అని, ఇందులో అభిషేకాలు, భజనలు చేయడంతో అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందగలమని తెలిపారు. ఈ పూజలు నిర్వహించడం వలన శత్రువుల నుండి విముక్తి, అదృష్టం, మంచి ఆరోగ్యంతో పాటు కోరిన కోరికలు నెరవేరడం జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అయ్యప్ప స్వామి పడిపూజ మనస్సును శుద్ధి చేసి, భక్తిని బలోపేతం చేస్తుందన్నారు. అయ్యప్ప మహా పడిపూజలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి దైవిక పసుపుతో విశేష అభిషేకాలు నిర్వహించిన అనంతరం స్వామివారి ఆశీర్వాదాల కోసం మంత్రోచ్ఛారణలు భజనలతో స్వామి యే శరణం అయ్యప్పా వంటి శరణు ఘోషతో వాతావరణం ఆధ్యాత్మికంగా మారుమ్రోగింది. అయ్యప్ప మాలధారణలోని స్వాములు అంతా కలిసి సామూహికంగా నిర్వహించిన మహా పడి పూజా కార్యక్రమంలో అనేక మంది భక్తులు కలిసి పూజలో పాల్గొనడంతో అది ఒక ఆధ్యాత్మిక సంబరంలా సాగింది. తమ ఆహ్వానానికి తరలి వచ్చిన అయ్యప్ప స్వాములతో పాటు మాన్యశ్రీ బాబు గురుస్వామి, రాము గురుస్వామి, నార్సింగి నర్సింగ్ రావు గురు స్వాములకు కన్నెస్వామి యాభన్నగారి భరత్ నందన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన

## మాజీ జిల్లా పరిషత్ చైర్మన్



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ ప్రతినిధి//అంతోటి రవి ప్రసాద్ బోనకల్లు మండలం చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త బోయినపల్లి.వెంకటేశ్వర్లు వివాహానికి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం చింతకాని మండలం నాగిలిగొండ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ కార్యకర్త షేక్.షరీఫ్ పాషా వివాహంకు హాజరైనారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ లో వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గోవర్ధనచారి గురుస్వామి

## 18వ పడి ఇరుముడి..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/15 అశ్వాపురం మండలం.మల్లెలమడుగు శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ%శీ% లో 41 రోజులపాటు భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మాల ధరించి నిష్టతో ఒక్క పొద్దులు ఉండి ఈరోజు శబరిమలైకి ఇరుముడి ధరించి శబరిమలై కి బయలుదేరిన అయ్యప్ప స్వాములు గురుస్వామి గోవర్ధన చారి 18వ పడి ప్రత్యేక ఇరుముడి కార్యక్రమం ఘనంగా సాగింది అయ్యప్ప స్వాముల ఇరుముడి నేపథ్యంలో అయ్యప్ప శరణ ఘోషతో ఆలయ పరిసరాలు భక్తి పార్వశంతో అయ్యప్పస్వామి మాలధారణ భక్తుల ఇరుముడి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. గోవర్ధన చారి గురు స్వామి అమ్మ టికెట్ రా శీను గురు స్వామి. చింతపట్ల వెంకటేశ్వర్ల గురు స్వామి. ఈ సాములతో తోపాటు నెల్లిపాక బంజర స్వాములు మల్లెల మడుగు మొండికుంట స్వాములే ఇరుముళ్ళు మల్లెల మడుగు శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో సుమారుగా 19 మంది అయ్యప్ప స్వాముల ఇరుముళ్ళు కట్టుకొని శబరిమలైకి బయలుదేరిన భక్తులు ఇరుముడి కార్యక్రమానికి పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులు

# బోనస్ ఇవ్వకుండ రైతులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం



బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు రైతులకు రభి పంట బోనస్ వెంటనే ఇవ్వాలి ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట ప్రతినిధి రాజు రైతులు పండించిన ప్రతి గింజను (వడ్లను) రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి గత రబీ సీజన్ లో రైతుల వద్ద వడ్లను కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం నేటి వరకు బోనస్ ఇవ్వకుండ రైతులను మోసం చేసిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఆరోపించారు. మళ్ళీ రబీ సీజన్ ప్రారంభం అవుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అప్పటి బోనస్ డబ్బుల గురించి మాట్లాడకపోవడం దుర్మార్గమని సంపత్ రావు మండిపడ్డారు. బహిరంగ మార్కెట్ లో ఎక్కువ ధర వున్నప్పటికీ 500 రూపాయల బోనస్ వస్తుందని చెప్పి రైతులు ప్రభుత్వానికి అమ్ముకున్నారని, కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని సంపత్ రావు తీవ్రంగా ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తానని చెప్పి 50 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారని,రైతులకు సరైన సమయంలో ఎరువులను సరఫరా చేయడంలో విఫలమయ్యారని చురకంటించారు రైతు ప్రభుత్వం మాది అని చెప్పుకునే రేవంత్ రెడ్డి వీటిపైన స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. రైతు ప్రభుత్వం అంటే రైతులను మోసం చేయడమేనా ఆని సంపత్ రావు ప్రశ్నించారు.వెంటనే గత రబీ పంటకు సంబంధించిన బోనస్ డబ్బులను రైతులకు ఇవ్వాలని,లేనట్లయితే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని సంపత్ రావు ఒక ప్రకటనలో హెచ్చరించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంజక్షన్ వికటించి 17 మంది చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలి...

చిన్నారులను,బాధిత తల్లిదండ్రులను పరామర్శించిన ఎమ్మెల్యేకుందూరు జై వీర్ రెడ్డి..పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటాం......నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్:ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:15 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంజక్షన్ వికటించి 17 మంది చిన్నారులకు అస్వస్థత.ఈ సంఘటన తెలిసిన వెంటనే హుటాహుటిగా హాస్పిటల్ కి చేరుకొని చిన్నారులను,బాధిత తల్లిదండ్రులను పరామర్శించి చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచన ఇస్తూ ఈ సంఘటన పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేసి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించిన స్థానిక శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు



# మావోయిస్టు ప్రాంత ఆదీవాసి ప్రజల

## సంక్షేమం,అభివృద్దే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ఛత్తీస్ఘడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామాలైనబక్కచింతలపాడు,కిష్టారంపాడు,వీరాపురం,రాళ్ళపురం,తిమ్మిరిగూడెం,కమలాపురం గ్రామాల ప్రజలకు తిమ్మిరిగూడెంలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డి నరేందర్,భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ సందర్శించారు. సిఆర్పిఎఫ్141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్,చర్ల సీఐ రాజు వర్మ,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ ఇతర పోలీస్ అధికారులు,సిబ్బందితో కలిసి ఈ ఆరు మావోయిస్ట్ ప్రభావిత గ్రామాల్లోని 250 కుటుంబాలతో సమావేశమయ్యారు.మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ ఆరు గ్రామాల ప్రజలకు %అవర్శ్రీవ% కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు.ఈ సందర్భంగా ఓఎస్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ గారి సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని,మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే అదీవాసీ ప్రజలు తమ ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.దోమల వలన డెంగీ,మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అభివృద్ధి నిరోధకులైన నిషేదిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దనికోరారు.ప్రత్యక్షంగానైనా,పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే,అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయనిఅన్నారు.మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నెక్స్ట్ లే కంపెనీ వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# భూమికోసం భుక్తి కోసం ఆదివాసి విముక్తి కోసం బిర్సా పోరాటం



-ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 15( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జర్నలిస్ట్ బంట్రోతు రామాంజనేయులు మాట్లాడుతూ.. ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకల సందర్భంగా పురస్కరించుకొని జార?ండ్ రాష్ట్రంలో జన్మించిన బిర్సా ముండా నవంబర్ 15 1875 న జన్మించారు అరాచకమైనపాలన బ్రిటిష్ పాలన నడుస్తున్నటువంటి తరుణంలో బ్రిటిష్ వారిని అడవు ల్లో ఉన్నటువంటి ఆదివాసుల పైన అనేక అఘైత్యాలు చేసిన సంద ర్భంలో శిస్తు పేరిట ఆదివాసి మహి ళపై అరాచకాలను సృష్టిస్తున్న అన్నిపరిమాణాలకు వ్యతిరేకంగా నాడు బిర్సా ముండా ఆదివాసుల గౌరవం కోసం ఆదివాసుల హక్కు కోసం బ్రిటిష్ వారిని వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభించారు భారత దేశంలో బ్రిటిష్ వారికి మొట్టమొ దటిగా వ్యతిరేక పోరాటాన్ని ప్రారంభించిన వారిలో బిట్స్ ఆ ముండా యొక్క స్ఫూర్తి అందరూ ఆదర్శప్రాయంగా తీసుకుంటారని తెలియజేస్తూ అతని ఆశయాల సాధన కోసం ఆదివాసులంతా ఏకమై ఆదివాసుల హక్కులను అడవి సంపదను ఈ పకృతిని సంరక్షించేందుకు బాధ్యత మనదని జర్నలిస్ట్ బంట్రోతు రామాంజ నేయులు ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# నాగార్జునసాగర్ కమల నెహ్రూ

## ఏరియా హాస్పిటల్ ను సందర్శించిన.

## ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:15 నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఏరియా హాస్పిటల్ లో 12 మంది పిల్లలకు వైద్యం వికటించి చికిత్స పొందుతున్న సందర్భంగా నాగార్జున సాగర్ నియోజవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి సందర్శించారు. పిల్లల వార్డును తనిఖీ చేసి పేషంట్ల తో మాట్లాడుతూ , తల్లిదండ్రులను సంఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైద్య అధికారులతో మాట్లాడి సంఘటన గురించి పూర్తి వివరాలు తెలుసుకొని బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని ,రేపటి లోగా పూర్తి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. దవఖానకు వచ్చే రోగుల పట్ల అంకితభావంతో పనిచేయాలని ,నిర్లక్ష్యం వల్ల ప్రాణహాని జరిగే అవకాశం ఉందని, దేవుడి దయవల్ల పిల్లలకు ఎలాంటి ప్రాణహాని జరగలేదని అన్నారు. అనంతరం రికార్డులను, బయోమెట్రిక్ మిషన్ పరిశీలించారు..



## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# కాంగ్రెస్ నాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం సిద్దుల గుట్ట డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వల్లాలసత్యనారాయణ కూతురు వివాహానికి బచ్చన్నపేట మండల ఇన్చార్జ్ బండకింది హరిబాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిడి విద్యనాథ్ ,గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య శ్రీ బాపురెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ మాసపేట రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మట్టి బాలరాజు, కిసాన్ కాంగ్రెస్ చెరుకురి శ్రీనివాస్, గుర్రపు బాలరాజు, గుట్ట డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి, పెనువెల్లి వెంకన్న, గోపాల్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ ,నీలా రమేష్ , పస్తం పోచయ్య, గంగరబోయిన మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం 16 నవంబర్ 2025


# 2 నెలల వేతనాలను వెంటనే చెల్లించాలి.


ఏడు నెలల పై.ఆర్. సి బకాయిలను వెంటనే చెల్లించాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం మండలం. ప్రజాగొంతుక న్యూస్ నవంబర్ 15 : గత రెండు నెలల వేతనాలను,చెల్లించడంతో పాటు ,ప్రతినెల ఒకటవ తేదీనే జీతాలు చెల్లించాలి, కానీ ఇప్పటివరకు చెల్లించకపోవడం తో ది. 17-11-2025 నుండి నిరవధిక సమ్మె చేస్తామని ,అశ్వాపురం మండల ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ సంకీర్తన కి సమ్మె నోటీస్ అందజేసిన ఎ ఎన్ ఎం ల మరియు ఎమ్ ఎల్ హెచ్ పి ల, ఏఐటీయూసీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత కొంతకాలం నుండి నేషనల్ హెల్త్ మిషన్ పనిచేస్తున్న ఉద్యోగుల జీతాలకు సంబంధించిన విషయంలో తరచుగా జాప్యం జరుగుతుందని,ఒకవైపు రెగ్యులర్ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటవ తేదినే గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు విడుదల చేస్తున్నారని కానీ తక్కువ జీతానికి పనిచేస్తున్న కాంట్రాక్ట్ %ు% ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం ప్రతినెలా ఒకటవ తేదీన జీతాలు అందడం లేదని, ఒకవైపు శాలరీ విషయంలో వారు తీవ్రమైన వివక్షతను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.




జీతాలు చెల్లించడంలో కూడా ఇంత వివక్షలో చూపడం ఏమాత్రం సమంజసం కాదని , ప్రతినెల వారు చెల్లించవలసిన ఈ ఏం ఐ లు పెండింగ్లో పడి చెక్కు బౌన్స్ అవుతున్నాయి, తద్వారా సిబిల్ స్కోర్ పడిపోతుంది. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన వేతనాలు ఇంతవరకు అందలేదు. కావున తమరు ఇట్టి విషయాన్ని పరిశీలించి ప్రతి నెల ఒకటవ తేదినే జీతాలు చెల్లించేలా గ్రీన్ ఛానల్ ద్వారా ఏర్పాట్లు చెయ్యాలని, రెండు నెల వేతనాలను చెల్లించడంతో పాటు గతంలో హామీ ఇచ్చిన హామీ ప్రకారం 7 నెల పి.ఆర్.సి వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారుఈ కార్యక్రమంలోఏ. ఎన్.ఏం లు మరియు ఎమ్.ఎల్.హెచ్. పి లు ఇందిర, భిక్షమమ్మ,నాగమణి, శారద,రాజేశ్వరీ, దేవి, రాజ్యలక్ష్మి, భవాని, రాములమ్మ, రాజేశ్వరీ, శైలజ, వెంకటనరసమ్మ, స్వర్ణ, వెంకమ్మ, ప్రియ, మౌన్య,పూర్ణ,ప్రియ, అనిత,తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే





ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి,నవంబర్ 15:-చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామానికి చెందిన దేశగౌని పార్వతమ్మ దేశగౌని రామను గౌడ్ ఇలా ఆహ్వానం మేరకు వారి కుమారుడు కిరణ్ కుమార్ గౌడ్, ప్రణీతల వివాహము పెబ్బేరు సహారా ఫంక్షన్ హాల్లో హాజరైన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. అదే విధంగా కాలూరు గ్రామానికి చెందిన సోలిపురం మహేశ్వరమ్మ మద్దిలేటి ఆహ్వానం మేరకు వారి కుమారుడు ప్రవీణ్ నాయుడు దీప ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఉమ్మడి మండల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపాలు, పిఎసిఎస్ డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ చక్రధర్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, తదితరులు వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

# మాధవ హిల్స్ కాలనీ సమస్యలకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. కొండాపూర్ డివిజన్ పరిధిలోని మాధవ హిల్స్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కాలనీ వాసులు వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే గాంధీ నివాసంలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, డ్రైనేజి సమస్య కు శాశ్వత పరిష్కారం చూపుతామని, మ్యాన్ హోల్ నుండి మ్యాన్ హోల్ వరకు పూడిక తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని అన్నారు. అసంపూర్తిగా మిగిలిపోయిన, డ్రైనేజి, రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలోనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాధవ హిల్స్ కాలనీ వాసులు శ్రీనివాస్, వెంకటేష్, రమేష్, చందు తదితరులు పాల్గొన్నారు.



# 260మందివిద్యార్థుల, ఇంటివంటకాలతో

ఘనంగాఫుడ్,ఫెస్ట్,కార్యక్రమం.పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి. ప్రజా గొంతుక ప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా.జోగులాంబగద్వాలజిల్లాఎర్రవల్లి శ్రీ సరస్వతి

ఇంటర్నేషనల్,సి.బి.ఎస్ఇపాఠశాలనందుపాఠశాలచైర్మన్,వీర.గోవర్ధన్,రెడ్డిఆధ్వర్యంలోఘనంగాఫుడ్,ఫెస్ట్,కార్యక్రమాన్నినిర్వహించడంజరిగింది.ఈ,కార్యక్రమాన్నిపాఠశాలచిన్నారులు260 కిపైగా విద్యార్థులువారివారిఇంటినుంచితెచ్చినవంటకాలను తీసుకువచ్చి ఫుడ్ ఫెస్ట్,కార్యక్రమంలో,స్టాల్స్,రూపంలోపెట్టివంటకాలనుఅతిథులకుతోటి స్నేహితులకు,విద్యార్థుల తల్లిదండ్రులకు చిన్న మొత్తంలో అమ్మకాలకు మొదలుపెట్టడం చేశారుఅలాచేస్తున్నచిన్నారులను చూసి కార్యక్రమానికి విచ్చేసినటువంటిఅతిథులుచాలాసంతోషించారు మరియువారిగురించి ముచ్చటించారు.కొంత మొత్తంలోనగదుగాను మరికొంతఫోన్,పేరూపంలోవిద్యార్థులకుఅమౌంట్ పంపించి స్టాల్స్ దగ్గర కావలసిన,ఆహారపదార్థాలను తీసుకొని టేస్ట్ చేశారు.కార్యక్రమానికిముఖ్యఅతిథిగాగద్వాలసంస్కార్ పాఠశాలప్రిన్సిపల్,సంధ్యారెడ్డి హాజరయ్యారు. అనంతరంఆమె తన చేతులమీదుగాకార్యక్రమంలోమొదటగా,రిబ్బన్,కటింగ్,పూజకార్యక్రమం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సంధ్యారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూవిద్యార్థులుబాల్యంనుంచేఇటువంటిఎన్నోకార్యక్రమాలనువిజయవంతంగాపూర్తిచేసిఉన్నతశిఖరాలను అధిరోహించాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరంఆమెవిద్యార్థులతోసరదాగాముచ్చటించి,వారుతీసుకువచ్చిన స్వచ్ఛమైనఆహార పదార్థాలనుక్రమపద్ధతిలోపెట్టినస్టాల్స్,రూపంలోఉన్నఫ్యాషన్,స్టేషనరీ విద్యార్థులకుకావలసినదిప్రతీదిఅందుబాటులో ఉండేటట్లుపెట్టిన,స్టాల్స్ ను చూసి విద్యార్థులను ఆమెఘనంగా,అభినందించారు.ఈ సందర్భంగాపాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,విద్యార్థుల పట్ల తల్లిదండ్రులకు విద్యార్థులనుతీర్చిదిద్దడానికి అన్ని విధాలలో మన ప్రోత్సాహం ఉంటే వారి భవిష్యత్తును వారే నిర్మించుకోవడంలో,విద్యార్థులుకీలక పాత్రులు అవుతారని,ఆయనఅన్నారు. ఈ,కార్యక్రమంలోపాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి,డైరెక్టర్ వీరశ్రీనివాస్ రెడ్డి,కరస్పాండెంట్,మధులికరెడ్డి,గద్వాలసంస్కార్ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ మహిమశ్రీ ఉపాధ్యాయులుసురక్షిని,ఆంజనేయులు,నాగరాజు,వ్యాయామఉపాధ్యాయులు ప్రియాంక, లాలు,నరేంద్ర,వంశీకృష్ణ కిరణ్,మరియువిద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులుపాల్గొన్నారు

# ఇందిరమ్మ పాలనకు పట్టం కట్టిన ప్రజలు

స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాలతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తాం



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఇందిరమ్మ పాలనకు పట్టం కట్టి జూబ్లీహిల్స్ ఎన్నికలలో నవీన్ యాదవ్ గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు అని సిద్దులగుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి అన్నారు. బచ్చన్నపేట మండల కేంద్రంలో జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు,నాయకులు అందరూ ప్రచారం చేసిన ప్రజలు ఇందిరమ్మ పాలన, రేవంతన్న మాట పై కట్టుబడి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించి జూబ్లీహిల్స్ అభివృద్ధికి నాంది పలికారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచి,ఎంపిటిసి, జెడ్పిటిసికాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించి పేద ప్రజల ప్రజా పాలన ప్రభుత్వమని నిరూపించుకుందని అన్నారు. రానున్న రోజుల్లో ఇంకా మరెన్నో పథకాలు ప్రజలకు అందుతాయని ,కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు.

# హనుమాన్ యూత్ భవనం రెండో అంతస్తును ప్రారంభించిన కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 15 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి డివిజన్ లోని బాపునగర్ లో రాగం సుజాత నాగేందర్ యాదవ్ తన సొంత ఖర్చులతో నిర్మించిన హనుమాన్ యూత్ భవనంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన రెండవ అంతస్తు గదిని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన శ్రీ అయ్యప్ప స్వామి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ స్వామి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, ప్రభాకర్ స్వామి, రవీందర్, కృష్ణ, శంకర్ రాజ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.




## మానవుడి ని మాధవుడిగా మలచగలిగే

# మహా మంత్రం గీతా శాస్త్రం

ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 15)సూర్యాపేట: మానవుడి ని మాధవుడిగా మలచగలిగే మహా మంత్రం గీతా శాస్త్రం అని ట్రూత్ వివేకామృతం ఆధ్యాత్మిక సంస్థ వ్యవస్థాపకులు శ్రీ వివేకానంద అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం బ్రాహ్మండ్లపల్లి ఫంక్షన్ హాల్ లో మానవుడి శోకాలను తీర్చే భగవద్గీతలోని శ్లోకాలను వాటి అంతరార్థాలను సవివరంగా తెలిపారు. ప్రతి మానవుడికి మరణ బీతిపై ఎప్పుడు భయాందోళన కలిగి ఉంటాడని జ్ఞానంతో మరణభీతిని తొలగించుకోవచ్చని అన్నారు. మానవ జీవితం గీతా శాస్త్రంలోని అంతరార్థాన్ని ఉపదేశించి అంతర్యామితో అనుసంధానం చేయడానికే ఈ భగవద్గీత సదస్సును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మానవ జీవితంపై భగవద్గీతలో ఉన్న నీ గూడమైన అర్థాన్ని తెలిపారు. ఆఖరే లేని అనంతమైన జన్మను శ్రీకృష్ణుడు సాకారం చేసుకున్నాడని పేర్కొన్నారు. ఆచార్యుడైన శ్రీకృష్ణుడు గీతా శాస్త్రంలో ప్రతి శ్లోకం ప్రతి శోకాన్ని దూరం చేస్తుందని చిన్నవారి నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ గీతా శాస్త్రాన్ని మానవులందరూ అధ్యయనం చేయాడానికే ఇలాంటి ప్రవచనా సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భగవద్గీత శ్లోకంలో ఆచార్యులు ఉపదేశిస్తున్న జ్ఞానం శ్రీకృష్ణుడు అర్జునుడితో సహా యావత్ మానవాళికి వర్తిస్తుందని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు ఉపదేశించిన భావాలు అంతర్యాన్ని తెలిపి అందరిలో ఆధ్యాత్మిక స్ఫూర్తిని నింపారు.మనకు పూర్వీకులు అందించిన గొప్ప వరమని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సూర్యాపేట ట్రూత్ వివేకామృతం సాధకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉమామహేశ్వరి దేవాలయంలో కార్తీక మాసం ప్రత్యేక పూజలు.



పి,రమాదేవి తిరుపతి రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో,శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 15:మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో కొలువైన పురాతన ఉమామహేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు శాస్త్రుల వామన శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్లోళ్ల రమాదేవి తిరుపతిరెడ్డి పుణ్య దంపతుల సహకారంతో లక్షదీపర్చన నిర్వహించారు. లక్ష కార్తీకదీప లు వెలిగించడంతో ఆలయ పరిసరాలు దీపాల కాంతులతో వెలిగి పోతూ అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఉమామహేశ్వర స్వామి దేవాలయమునకు వచ్చిన భక్తులకు పబ్బ స్వరూపారాణి రమేష్ గుప్త పుణ్య దంపతులు, మరియు పట్లోళ్లరమాదేవి తిరుపతి రెడ్డి పుణ్య దంపతులు. దర్శనమునకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల అన్నపూర్ణాదేవి, గోవిందరాజ్ గుప్తా దంపతులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, శివంపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ స్పెషల్ డ్రైవ్



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 15 : సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ప్రత్యేక డ్రైవ్లో భాగంగా ఐదుగురు ట్రాన్స్‌జెండర్లు, 22 మంది సెక్స్ వర్కర్లను అదుపులోకి తీసుకున్నారు. 3 పిటా కేసుల్లో 04 బాధితులను రక్షించగా, 08 మంది నిందితులను అరెస్టు చేశారు. సైబరాబాద్ షీ టీమ్స్ ఈ వారంలో మొత్తం 140 డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించాయి. పబ్లిక్ ప్రదేశాల్లో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన 87 మందిని ప్రత్యక్షంగా అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 82 కేసులు పేట్టీ కేసులు బుక్ చేశారు. మిగిలిన వారిని కౌన్సెలింగ్ ఇచ్చారు. అలాగే మహిళా బాధితుల నుంచి వివిధ మార్గాల ద్వారా వచ్చిన 14 ఫిర్యాదులను షీ టీమ్స్ స్వీకరించాయి. ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్స్ / %జణజుఔ% సెంటర్స్ ద్వారా భార్యాభర్తల మధ్య కుటుంబ వివాదాల్లో 28 కుటుంబాలను మళ్లీ కలపడానికి కృషి చేశారు.అలాగే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, షీ టీమ్స్ సైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాయి. 304 మంది ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వీరికి మానవ అక్రమ రవాణా (హ్యూమన్, చైల్డ్ ట్రాఫికింగ్), ఈవ్ టీజింగ్, సామాజిక మాధ్యమాల్లో వేధింపులు, బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మికత్వం, స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్, సైబర్ మోసాలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు.